ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 16 పేజీలు






9వ పేజీలో...

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మన సామర్థ్యం నిరూపించుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




# సొమ్ము విద్యార్థులది..! సోకు విద్యా సంస్థలది!



## గ్రూప్ డాన్స్ వేయాల్సిందే డ్రస్సులు కొనాల్సిందే


ఖమ్మం, ప్రభాతవార్త : విద్యార్థులే వారికి ప్రధాన వనరు. భవనాల మీద భవనాలు నిర్మించాలన్నా కోట్ల రూపాయలకు పడగెలు ఎత్తాలన్నా విద్యార్థులే ఆయుధంగా మలుచుకొని బస్తాల కొద్ది డబ్బులు పోగేసుకుంటున్నారు. వీరికి కనీసం విద్య సంస్థల వార్షికోత్సవం రోజు పట్టెడన్నం పెట్టడానికి చేతులు రావడం లేదు. వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పకుంటూ ప్రచారం చేసుకుంటున్నారు. సొమ్ము మాత్రం విద్యార్థుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.ఈ వేడుకల్లో ఎల్‌కెజి స్థాయి నుంచి ఆపై తరగతుల విద్యార్థులను గ్రూపులుగా ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్క రకమైన డ్రెస్సు వేసుకొని రావాలని ముందుగానే ఆయా విద్యార్థులకు చెప్పి డ్రస్సులు చేపిస్తున్నారు. ఒక్కో రకమైన డ్రెస్సుకు ఒక్కో రకమైన ధర ఉంటుంది. వేలాది రూపాయలు ఖర్చు చేస్తే కాని అనుకున్న డ్రెస్సు లభించదు.బ్రేక్ డాన్సులు, భరతనాట్యం, చిరంజివి, పవన్‌కళ్యాణ్ ఇలా హీరోల పేర్లు చెప్పి ఒక్కొక్క పాటకు ఒక్కొక్క రకమైన డ్రెస్సులను వేసుకొని రావాలని విద్యార్థులకు ముందు జారీ చేస్తున్నారు.

డబ్బులు చెల్లించిన వారికే భోజనం

వార్షికోత్సవ వేడుకల పేరుతో ‘ ‘చిల్లర’’ చేష్టాలు

గాడి తప్పతున్న ప్రైవేట్ విద్యా వ్యవస్థ

2వ పేజీలో...




స్కూల్ ఫీజు, జూనియర్ కళాశాలల ఫీజులు, ఇంజనీరింగ్ చదివే విద్యార్థు లు వారి కళాశాల ఫీజులు, వారి స్థాయిలో ఫీజులు చెల్లించాలంటేనే తల్లిదండ్రులు కాయకష్టం చేసి విడ తల వారీగా చెల్లించడమే కష్టతర మవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో బ్రాంచికి ఒక వార్షికోత్సవం విద్యా సంస్థకు ఒక వేడుక అంటూ విద్యార్థు ల నుంచి డబ్బులు పోగేసి చిల్లర చేష్టాలు చేస్తున్నారు. కనీసం విద్యార్థులకు ఒక పూట వార్షికో త్సవం నాడు విద్యార్దులకు ఒక పూట బోజనం పెట్టలేక విద్యార్థు ల నుంచే తరగతుల వారీగా ఒక్కొక్క విద్యార్ది నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది ఏ ఒక్క విద్యా సంస్థ కాదు. ఖమ్మం కేంద్రంగా కొనసాగుతున్న కొన్ని కార్పొరేట్ స్థాయిగా చెప్పకుంటున్న ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎవరి స్థాయిలో వాళ్లు అందిన కాడికి దోచుకుంటున్నారు.

# ఇంటర్ పరీక్షలకు.. ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:
మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారు లతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.




5వ పేజీలో...

# ఉపాధి కూలీగా భద్రాద్రి జిల్లా కలెక్టర్

పార, పలుగు పట్టి మట్టి తవ్విన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





11వ పేజీలో...

# అశ్వాపురంలో ఏసీబీ దాడులు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20.
అశ్వాపురం మండలకేంద్రం లో గురువారం నాడు ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వ్యవసాయ శాఖ అధికారి సాయి శాంతన్ కుమార్ ఒక రైతు వద్ద నుండి ముప్పై వేలు లంచం తీసుకుంటుండంగా రైడ్ చేసి పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి వై. రమేష్ మీడియా కు తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ వివరాలు తెలుపుతూ గత వారం రోజుల క్రితం మండలానికి చెందిన ఒక రైతు ఏసీబీ కి ఫోన్ చేసి నా పత్తి అమ్ముటకు టిఆర్ ఇవ్వడానికి వ్యవసాయ అధికారి ముప్పై వేలు లంచం



2వ పేజీలో...

## సొమ్ము విద్యార్థులది..!! సోకు విద్యాసంస్థలది..!!

(మొదటి పేజీ తరువాయి..)

– విలువలు విశ్వసనీయతకు పాతర –

కార్పొరేట్ స్థాయి విద్యా వ్యవస్థ మాది అంటూ గల్లి గల్లీకి బ్రాంచీలు ఉన్నాయంటూ వేలాది మంది విద్యార్థులు మా విద్యా సంస్థల్లో చేరుతున్నారంటూ గొప్పలు చెప్పుకునే కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వహకులు కనీసం వారి సొంత డబ్బుతో విద్యార్థుల నుంచే వసూళ్లు చేసిన ఫీజుల్లో నుంచి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించకుండా దాదాపు 2వేల నుంచి 3వేల వరకు విద్యనభ్యసించే విద్యా సంస్థలు ఒక్కొక్క విద్యార్థి నుంచి భోజనాలు, టీలు, స్నాక్స్ పేరుతో భారీగా డబ్బులు పేరు పేరున వసూలు చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా ఈ చిల్లర చేష్టలకు తెరలేపుతున్నారు. సభలు, సమావేశాల్లో డిబెట్లలో అవకాశం దొరికినప్పుడల్లా తమ విద్యా సంస్థ విలువలకు విశ్వసనీయతకు కట్టుబడి ఉంటుందని ప్రసంగాలు దంచికొడుతుంటారు. విద్యార్థులను ఉత్పత్తి కేంద్రాలుగా పిండి పిప్పి చేసి వారిని అడ్డుపెట్టుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. వీరికి కనీసం విలువలు గురించి విశ్వసనీయత గురించి మాట్లాడే అర్హత లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఫీజులు కట్టడానికి నానాయాతన పడుతుంటే వార్షికోత్సవ వేడుకలకు అదనంగా ఒక్కరోజు భాగోతానికి ఒక్కొక్క విద్యార్థి సుమారు 3వేల పైచీలకు అదనపు భారం పడుతుందే ఆయా విద్యా సంస్థలకు ఉన్న విశ్వసనీయత ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

నలువైపులా నాలుగు దిక్కులా విద్యా సంస్థలు ఏర్పాటు –

నలువైపులా విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకొని వీధి విధికి ఒక బ్రాంచిని గుట్టు చప్పుడుగా ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థులను అయా బ్రాంచీల్లో అడ్మిషన్ పొంది ఈ వేడుకలకు అదనంగా సొమ్ము అడ్డదారిలో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారాన్ని మోపుతున్నారు.

– ప్రచారం కోసం దూంధాం వేడుకలు –

కొన్ని విద్యా సంస్థలు ప్రచారం కోసం పెద్ద ఎత్తున వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తు న్నారు. మంత్రులను, ఉన్నతాధికారులను, వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తూ అట్టహాసంగా వేడుకలను చేపడుతున్నారు. వీటికి అయ్యే ఖర్చు మొత్తం కూడా విద్యార్థుల నుంచే వసూలు చేసేవే. అన పైసా కూడా ఆయా విద్యాసంస్థల జేబుల నుంచి పెట్టుకున్నవి కానే కావు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విష సంస్కృతికి భీజం వేస్తూ ఉన్నారు. ఈ సంవత్సరం కూడా అదే తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సొమ్ము విద్యార్థులది, సోకు విద్యా సంస్థలది అన్న మాదిరిగా తయారైంది. బయట ప్రపంచానికి మాత్రం పత్రికల్లో ఫోటోలు ప్రచారం కోసం మాత్రం హడాహుడి చేస్తూ అందుబాటులో ఉన్న పత్రికలన్నింటిలో వార్తలు ప్రచురించేలా వార్తలు వ్రాయించుకుంటున్నారు. ఇటు కాల్వోడ్డు, అటు కొత్త కలెక్టర్ ఆఫీసు దాటితే కనీసం ఆయా పత్రికల్లో ఉన్న జోన్ పేజిని తిరగేస్తే కనీసం ఆ వార్త కూడా కనిపి ంచదు. పట్టుమని 3పేజిలు లేని కొన్ని పత్రిక లకు ఫుల్ పేజి యాడ్‌లు వేస్తున్నారు. ఆ యాడ్ కనీసం ఊరి పొలిమేర దాటితే కనిపించదు. ఆయా పత్రికల్లో ప్రచురితమైన జోన్ పేజిల్లో ఉన్న వార్త కూడా కంటికి కనిపించదు. ఏడాదికి కోట్లాది రూపాయల అక్రమ విద్య వ్యాపారం నిర్వహిస్తున్న కొన్ని విద్యా సంస్థలపై ఇప్పటికే ఐటి, జిఎస్‌టి, బ్లాక్ మనీ దందా వ్యవహారంపై నిఘా ఉందన్న విషయాన్ని మర్చిపోతున్నారు. ప్రచారం కోసం నానా గడ్డి కరిచే కొన్ని విద్యా సంస్థలు ఒంటెత్తి పోకడ ఏదో రోజు పాతాళానికి నెట్టివేయబడతారన్న విషయాన్ని గుర్తించుకుంటే మంచిది. ఇప్పటికైనా విద్యావ్యవస్థను ఒక ఆదర్శ ప్రాయంగా ఉన్నత విలువలతో కొనసాగించే వాటికే సమాజంలో గుర్తింపు మనుగడ ఉంటుంది. భవనాలపై భవనాలు ఏడాదికి ఏడాది నిర్మించుకుంటూ అక్రమ ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ చిల్లర చేష్టలకు తెరలేపే వ్యవస్థలకు సమాజంలో డబ్బుకంటే వ్యక్తిత్వానికే విలువ ఉండేలా సమాజానికి లోబడుతూ ఉన్నవారికే తగిన గుర్తింపు ఉంటున్న విషయాన్ని గుర్తించుకుంటే పదికాలాలు నిలబడతారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందుతులకు జీవిత ఖైదు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం పట్టణం, రమణ గుట్ట కు చెందిన కె. సంపత్ (25) పి. నవీన (25) కు మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసు లో నిందితులకు జీవిత ఖైదు తో పాటు రూ 2 లక్ష ల రూపాయిల జరిమాన విధిస్తూ ఖమ్మం మొదటి అధనపు జిల్లా న్యాయాధికారి కె. ఉమాదేవి గురువారం తీర్పు చెప్పారు. పిర్యాది కథనం ప్రకారం తమ కూతురు సాయత్రం ఇంటి ప్రకన ఉన్న ఇంటిలో ఆడుకొనుచుండగా నిందితులు మాయ మాటలు చెప్పి మోటార్ సైకిల్ పై తీసుకొని పోయి అత్యాచారం చేశారని ఖమ్మం ఖానాపురం హవేలి పోలీసులకు 922021 న పిర్యాదు చేయగా, వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసు ను విచారించిన న్యాయాధికారి నిందితుల పై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసి క్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్ వాదించగా, కోర్ట్ లైజనింగ్ అధికారి కె. శ్రీనాథ్ హోంగార్డు అయూబ్ లు సహకరించారు.

# నిందితులు కేసుల నుండి తప్పించుకోవద్దు

### ఫోక్సో నిందితులకు జీవిత కాల శిక్ష భారీ జరిమాన

### ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆకాంక్ష

### శభాస్ డిఎస్పి వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్,, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రశంసలు

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పోలీసులు విధి నిర్వహణలో వాళ్ల పనితీరు కొలమానం నిందితులకు శిక్షణ పడడంలో కేసులు దర్యాప్తులో పనితీరుకు అద్దం పడుతుంది, నేరాలు చేయడం ఒక ఎత్తు అయితే అలాంటి కేసులను శోధించి చేదించి కీలకంగా వ్యవహరిస్తూ వ్యూహంతో పనిచేసిన వారిని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ప్రశంసించారు, ఈ మేరకు గురువారం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాల యంలో ప్రకటన విడుదలైంది ఖమ్మం నగర ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫోక్స్ కేసులో నిందితులకుజీవితకాల కఠిన శిక్ష పడింది, మరోవైపు రెండు లక్షల పదివేలు జరిమానా కూడ విధించారు, 20 21 ఫిబ్రవరి 7వ తేదీన ఇంటి బయట ఆడుకుంటున్న బాలిక వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చి మాయమాటలు చెప్పారు, తర్వాత బలవంతంగా ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లి నగర శివారులోని నిర్మానుష ప్రాంతంలో ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు, అప్పట్లో బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని కానాపురం పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 70/2021/ఎస్సీ పిటిసిఎస్‌టి, 198/2021, యు /ఎస్, 376 ఏబి, 366, 294 (బి) 323, 506,109, ఐపిసి అండ్ 4 అండ్ 17 ఆఫ్ పి డి ఎస్ సి ఓ యాక్ట్ కింద కేసు నమోదు అయింది, అనంతరం విచారణ సాక్షాదారుల సేకరణ వేగవంతంగా పూర్తి పూర్తి చేసి కోర్టులో చారి సీటు దాఖలు చేశారు, ఖమ్మం మొదటి జిల్లా అదనపు న్యాయమూర్తి కే ఉమాదేవి తీర్పులో పేర్కొన్నారని ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ తెలిపారు, బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వారిలో మొదటి ముద్దాయిగా రమణ గుట్ట ప్రాంతానికి ఆటో డ్రైవర్ చెందిన సంపత్ (25) అతనికి సహకరించిన మంచి కంటి నగరవాసి పెయింటర్ నవీన్ (25) ఇరువురికి జీవితకాల శిక్ష విధించారు, ఈ 12 ఏళ్ల బాలిక కేసులోని నిందితులు నేరం నుండి తప్పించుకోకుండా వాదించి శిక్ష పడడానికి కీలకంగా వ్యవహరించిన పబ్లిక్ ప్రాసి క్యూటర్ ఏ శంకర్ను అభినందించారు, ప్రస్తుత ఖమ్మం ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి ఉబ్బల వెంకన్న బాబు, హవేలి ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్ళు శ్రీనివాసరావు, నాగేశ్వరావు లను కమిషనర్ అభినందించారు, భవిష్యత్తులో కూడా నిందితులు కేసు నుండి తప్పించుకోకుండా చూడాలని ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు



## అశ్వాపురంలో ఏసీబీ దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

అడుగుతున్నారని ఫిర్యాదు చేశారని ఆమేరకు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారుఫిర్యాదుదారుని వివరాలు మీడియావారు అడుగగా రైతుపేరు వెల్లడించలేమన్నారుఏఓ ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలు అడిగితే బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 1064 తెలపాలని సూచించారు. ఈ రైడింగ్ లో డిఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్ లు శేఖర్, సట్ల రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశ భవిత

### తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

### సిరి చైతన్య కళాశాల యూత్ వెల్నెస్ డే వేడుకల్లో

### డాక్టర్ నాగమణి

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :



యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వై.నాగమణి అన్నారు. ఖమ్మం నగరంలోని సిరి చైతన్య జూనియర్ కళాశాలలో గురువారం యూత్ వెల్నెస్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తరగతి గది నుంచి విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చే దిశగా పయనించాలని, తల్లిదండ్రుల ఆశయాలను వారి ఆకాంక్షను నిలబెట్టే విధంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చెడు భావాలకు గురికాకుండా సన్ మార్గంలో వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సోమయ్య, అధ్యాపకులు శ్రీలత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## భవన యజమానికి ఫైన్

ఖమ్మం కార్పోరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బిల్డింగ్ మెటీరియల్స్ ,బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్స్ ను రోడ్ పైన నిల్వచే స్తూ నిర్మాణాలు చేస్తున్న వారికి రు 10,000 జరిమానా విధించిన కార్పొరేషన్ సిబ్బంది. గురువారం స్థానిక వైరా రోడ్ అంబేద్కర్ సెంటర్ సమీపంలో కొత్త బిల్డింగ్ నిర్మాణదారులు తమ బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్స్,ఇతర నిర్మాణ మెటీరియల్స్ ను రోడ్డుపైన నిల్వ చేసి ఉంచటంతో వాహనదారుల పిర్యాదు చేయటంతో ,మున్సిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు శానిటరీ సూపర్వైజర్ శ్రీ సాంబయ్య.మరియు సిబ్బంది.శ్రీ। భీమయ్య,్ప వెంకటేశ్వర్లు, జాన్లు శివారెడ్డి,రవి కుమార్,భద్రయ్య తదితరులు నిర్మానదారులకు రు 10,000. జరిమానా విధించటం జరిగింది.

# ప్రమాదవశాత్తు కాలువలో పడి హోమ్‌గార్డు మృతి





*నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి మృతి చెందిన సంఘటన గురువారం నేలకొండపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు హోమ్‌గార్డుగా విధులు నిర్వహిస్తున్న గంటా నరేష్ (37) గురువారం ఉదయం ప్రమాదవశాత్తు ాలుజారి సాగర్ కాలువలో పడి మృతి చెందాడు. ప్రతి రోజు మాదిరిగానే డ్యూటీకి వెళ్ళేందుకు ఉదయం సాగర్ కాలువ వద్ద కాలకృత్యాలు తీరు ్చకునేందుకు హోమ్‌గార్డు గంటా నరేష్ సాగర్ కాలువ వద్దకు వెళ్ళాడని వారు చెప్పారు. బైక్, దుస్తులు, చెప్పులు, సెల్‌ఫోన్ ఇతర వస్తువులను కాలువ కట్ట పైన ఉంచి కాలువలోకి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి నీళ్ళలో పడిపోయాడు. సాగర్ కాలువలో నీటి ఉధృతంగా ఉండటంతో కొట్టుకుంటూ హైడల్ పవర్ ప్రాజెక్ట్ వరకు వెళ్ళాడు. నీటిలో ఊపిరి ఆడక నరేష్ మృతి చెందాడు. అక్కడ ఉన్న లాకుల వద్ద నరేష్ మృతి చెంది ఉండటం గమనించిన స్దానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్దలం వెళ్ళి మృతదేహంను బయటకు తీసారు. హోమ్‌గార్డు నరేష్ మృతదేహం వద్ద భార్య, కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు అందరినీ కంట తడిపెట్టించింది. భార్య నాగశ్రీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నరేష్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నరేష్ మృతదేహంకు స్దానిక ప్రభుత్వ హస్పిటల్‌లో పోస్టుమార్టంను నిర్వహించారు. హోమ్‌గార్డు నరేష్ భౌతికకాయంను కూసుమంచి, ముదిగొండ, సిఐలు సంజీవ్, మురళీ, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, ఎఆర్‌ఎస్సై లక్ష్మణ్‌రావు, నవీన్, రవి, ఇంటిలిజెన్స్ ఎస్సై గౌతమ్, హోమ్‌గార్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు నరేష్ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# వైభవంగా సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు

## భక్తి శ్రద్ధలతో విశేష పూజలు, అభిషేకాలు

*కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలోని షిర్డి సాయిబాబా మందిరం 28వ,వార్షికోత్సవ వేడుకలను గురువారం భక్తిశ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా









సాయిబాబాకు పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం హారతి అనంతరం సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు మహాన్నదానం నిర్వహించారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రా నాగార్జునరావు, లక్ష్మీ, మొంద్రు పుల్లయ్య గురుస్వామి,అర్చకులు రాకేష్‌శర్మ, మురళి, సాయి, లక్ష్మీ, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో ఎంపిలతో భట్టు సోదరులు

*కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.బంజారా పూజారులు, 300ల మంది సంత్ సాధు

వులచే మహా భోగ్ భండారో నిర్వహించి నైవేద్యం సమర్పించారు.రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ







జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, జాతీయ నాయకులు మురళీధర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అమర్సింగ్ తిలవత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ లావుడ్యా, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ బాలస్వామి, డా॥ రామ్‌సింగ్ నాయక్, ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాష్ రాథోడ్ తదితరులు పాల్గొని సేవాలాల్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డా॥ భట్టు నాగేశ్వరరావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి,ప్రజాకవి, గాయకులు డా॥ భట్టు వెంకన్న, ఎస్టీ మోర్చా నాయకురాలు బానోతు అనూష, ఉమామహేశ్వరి, జ్యోతి నాయక్, సునీత నాయక్, రేఖసింగ్, సుధాకర్‌నాయక్, బంజారా యూత్ అధ్యక్షులు మోగావత్ బాబా నాయక్, బీజోజీస ాయక్ తదితర గిరిజన మోర్చా నాయకులు, బంజారా కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## హత్యాయత్నం కేసులో నిందితునికి కఠిన కారగారి శిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బత్తుల రామారావు నిందితుడికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాచలం రాజుపేటకు చెందిన పోసారపు జాన్ రాజు గుడిమల్ల యాదగిరి వద్ద రెండు పోర్షన్లలో ఒక పోర్షన్ షాపు కొని ఐదు నెలల నుండి బట్టల షాప్ నడుపుచున్నాడు. మరో పోర్షన్లో గుడి మల్ల యాదగిరి కుటుంబం జీవిస్తున్నారు. యాదగిరి కుమారుడగు గుడిమల్ల జగదీష్ తన షాపు పెట్టినప్పటి నుండి ఫ్లోరింగ్ రాళ్లు పగలగొట్టడం గుట్కా ప్యాకెట్లు తన షాపులో వేసి న్యూసెన్స్ చేస్తుండేవాడు. చాలాసార్లు మందల్నిచి నప్పటికిని కక్ష పెంచుకొని నా ఇద్దరు కూతుర్లలో పెద్ద కూతురు పోసారపు హిందూ వర్షిత గొంతు కోయగా తన భార్య తన ఫోను చేసి చెప్పగా వెంటనే వచ్చి భద్రాచలం డాక్టర్ మోహన్ రావు హాస్పిటల్ లో చికిత్స చేయించి 2015.5.27 న ఫిర్యాదు చేయగా అప్పటి భద్రాచలం టౌన్ అడిషనల్ ఎస్సై మహమ్మద్ లాల్ మహమ్మద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరము అంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. గుడిమళ్ల జగదీష్ పై నేరం రుజువుగా కాగా, జడ్జి నాలుగు సంవత్సరముల కఠిన కారకార శిక్ష రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ ను కారం రాజారావు నిర్వహించారు.. భద్రాచలం టౌన్ సిఐ భరపాటి రమేష్ , నోడల్ ఆఫీసర్ జి.ప్రవీణ్ కుమార్,లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, బి. సి. ఎమ్. పి. సి.(కోర్టు డ్యూటీ ఆఫీసర్) వై.సుధీర్ బాబులు సహకరించారు.

## అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

అదనపు కట్నం వేధింపు కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయిశ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన శారదను తన తల్లిదండ్రులు వెస్ట్ గోదావరి జిల్లా చింతలపూడి మండలం పట్టాయిగూడెం గ్రామ నివాసి గుమ్మలపురం సురేష్ కు ఇచ్చి వివాహము జరిపించారు. వివాహ సమయంలో రెండు లక్షల నగదు, కట్నముగా ఇంటి ప్లాటు, బంగారు ఆభరణాలు మొత్తం ఆరు లక్షల విలువైనవి సమర్పించుకున్నారు. కొంతకాలం కాపురం మంచిగా చేసిన తర్వాత వారికి ఒక కుమారుడు కలిగాడు. రెండు లక్షలు అదనపు కట్నం తీసుకురావాలని వేధించేవారు. తన భర్తకు ఉద్యోగరీత్యా హైదరాబాదులో పటాన్చెరువుకు చెందిన తోషీబా ట్రాన్స్మిషన్ కంపెనీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ తనను తీసుకెళ్లాడని మద్యంత్రాగి అదనపు 2 లక్షల కట్నం తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధించేవాడు. పెద్ద మనుషుల పంచాయతీలో మంచిగా చూసుకుంటానని మళ్లీ కాపురానికి తీసుకెళ్లాడు. మళ్లీ అదే విధంగా అదనపు కట్నం తెమ్మని తను తల్లిదండ్రులు ఇంటికి పంపించారు, తన భర్త, తన మామ కొత్తగూడెం వచ్చి రెండు లక్షల అదనపు కట్నం తెస్తేనే కాపురానికి రావాలి లేనిచో రావద్దని డిమాండ్ చేశారు. 2016 అక్టోబర్ 21న పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం పొట్టాయిగూడెంకు చెందిన గుమలపురం సురేష్, అతని తండ్రి కృష్ణలపై కొత్తగూడెం మూడవ టౌన్ పోలీస్స్టేషన్లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే.అంజయ్య కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో నలుగురు సాక్షులను విచారించారు. తన భర్త గుమలాపురం సురేష్ కు ఆరు నెలల జైలు శిక్ష రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. తన మామ గుమ్మాలాపురం కృష్ణపై నేరము రుజువు కానందున అతనిపై కేసును కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ ను ఏపీపిఓ బి. విశ్వశాంతి నిర్వహించగా, నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి శోభన్, బి రవి లు సహకరించారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన కమిషనర్

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరీ 20, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న శానిటేషన్ పనులను కమిషనర్ బిర్రు శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం 8వ,10వ వాడలో జరుగుతున్న శానిటేషన్ పరిధిలో పరిశీలించి అవార్డులలో శాంతి చేర్ సిబ్బందితో కలిసి కాలనీ నుండి యజమానులతో మాట్లాడుతూ రోజువారి శత సేకరణ రోడ్లు శుభ్రంగా ఉంచుట, డ్రైనేజ్ క్లీనింగ్ గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఒకవేళ వార్డులలో చెత్త సేకరణ పనులు ఇతర సమస్యలు ఉంటే మున్సిపల్ కార్యాలయానికి అధికారులకు తెలియజేయాలన్నారు.

## భద్రాద్రిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరి

భద్రాచలం,ప్రభాతవార్త :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి జి.భానుమతికారా సెంటర్ శిశుగృహ చిల్డ్రన్స్ హోమ్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పిల్లలకు సదుపాయాలు ఎలా ఉన్నాయని ఆరా





తీశారు. అనంతరం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించిముద్దాయిలకు ఫ్రీలీగల్ ఎయిడ్ న్యాయ సహాయం గురించి వివరించారు. ఇక్కడ పూర్తి పరివర్తన చెంది బయటకి వెళ్ళిన తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఖైదీలకు సూచించారు. తదుపరి మానవ సేవవాలంటరీఆర్గనైజేషన్ సరోజినీ వృద్ధాశ్రమాన్నిసందర్శించివృద్ధులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా,లేదాఅని అడిగి తెలుసుకున్నారు.తదుపరిభద్రాచలం జ్యుడీషియల్‌కోర్టుపరిధిలోఉన్నటువంటి పోలీస్‌అధికారులు,కోర్టుకానిస్టేబుల్స్, లాయర్‌లతో అందరికీ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాబోవు నేషనల్ లోక్ అదాలత్ మార్చి 8న జరుగుతుందని, దానికి లాయర్‌లు, పోలీస్ శాఖ కృషిచేసి ఎక్కువరాజీపడదగిన కేసులను చేయాలని ఆదేశించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన తెల్లం సీతమ్మ


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలం ములకనాపల్లి గ్రామంలో ఆరు గ్రామపంచాయతీల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనుండగా గురువారం భద్రాచలం పీఏసీఎస్ చైర్మన్ తెల్లం సీతమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. క్రీడలు దేహధారుడ్యానికి పాటుపడతాయని, యువకులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడలు దోహదపడతాయని, అదేవిధంగా చదవలేని వారు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఉద్యోగాలు సాధించవచ్చునని తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా అబ్బులు, మట్ట శివాజీ, నరేంద్ర, తదతదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఎల్‌టిఆర్ చట్టాన్ని పరిరక్షించండి

### -ఐటిడిఏ పీవోకు ఏఎస్పీ వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
ఎల్‌టీఆర్ చట్టాన్ని పరిరక్షించాలని ఆదివాసీ సంక్షేమపరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర గురువారం ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించాడు. అనంతరం మల్లుదొర మాట్లాడుతూ .. సంవత్సరాలు గడిచే కొద్దీ అక్రమంగా భద్రాచలం నుండి మొదలపెడితే



దుమ్ముగూడెం, చర్ల ప్రాంతంలో కొందరి గిరిజ నేతర్ల అక్రమ బిల్డింగులు పెరుగుతున్న 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు వారి కబ్జా కోరల్లో బలవుతున్న వాటిపై చర్యలు తీసుకునే సూచనలు స్థానిక మండల అధికారులకు అట్టి అక్రమాలను అరికట్టే విధంగా కనబడట్లేదని వాపోయారు. ఈ యొక్క మండలాల్లో పంచాయతీ అధికారులు గాని రెవెన్యూ అధికారులు గాని దగ్గరుండి అనుమంతులిచ్చి ఏజెన్సీ ప్రాంతంలో వలస వచ్చిన గిరిజనేతరులకి ఏజెన్సీ వాసులను కొందరు గిరిజనేతర్లు వ్యాపార రూపంలో దోచుకునే విధంగా ఆస్తులు పెంచే విధంగా స్థానిక మండల అధికారులు చేస్తున్నారని ఆరోపించారు. కనుక అట్టి అక్రమ భవన నిర్మూలించి అరికట్టాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఎల్ టి ఆర్ చట్టాన్ని పరిరక్షించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోరం మురళి, సవలం కృష్ణ, సున్నం శేఖర్, రాముడు, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించడంలో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం

### -పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడుకాంపాటి పృథ్వీ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు సంవత్సరంన్నర గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ




విమర్శించారు. గురువారం భద్రాచలం జూనియర్ కళాశాల విద్యార్థులు పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని, ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అధ్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని,విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి వి.శివనాయక్ గురువారం చెల్లని చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.4లక్షల నష్టపరిహారం విధించారు. వివరాలలోకి వెళితే .. శ్రీరంగం నరసింహచార్యులు అనే వ్యక్తి చెక్ హామీగా పెట్టి ముద్దిండి రాంప్రసాద్ రాజు నుంచి రూ.2లక్షలు, అదేవిధంగా పద్మ రాణి వద్ద నుండి రూ. 2లక్షలు తీసుకున్నాడు. ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు ముదిండి రాంప్రసాద్ రాజు , ముదిండి పద్మారాణి కోర్టులో కేసు వేయగా సదరుకోర్టులో వాదపవాదములు అనంతరం శ్రీరంగం నరసింహచార్యులకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 4,00,000 నష్టపరిహారం విధించారు. పిర్యాదుదారుని తరుపున న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించారు.

## పొడిచేటి జగన్నాధచార్యుల మృతిపట్ల దిగ్భ్రాంతి

దుమ్ముగూడెం ,ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన విశ్రాంత ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాధచార్యులు మృతిపట్ల తిరుపతి తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు 2018 డిశంబర్ నెలలో పదవీ విరమణ పొందిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ స్థానిక ఆలయాల్లో నిర్వహించే నెలవారీ ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో 4 సంవత్సరాల పాటు పాల్గొన్నారని అన్నారు. అటువంటి వంటి మనమధ్య నుంచి వెళ్ళిపోవడం బాధాకరమని అన్నారు. భగవంతుడు జగన్నాధచార్యుల కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలి, తన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## శ్రీ గురు హరినాథ్ విటల్ విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:
మానవసేవే మాధవ సేవ అని మండల కేంద్రంలో ఉన్న శ్రీరామ అవధూత ఆశ్రమం సిద్ధాంతమని శ్రీరామ అవధూత గురు హరినాథ్ విటల్ భక్త బృందం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 23న శ్రీ గురు కోసరాజు హరినాధ విటల్ పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుపబడుతుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని కాకుండా ఇతర మండలాల్లో కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత శక్తి ప్రదాత గురు హరినాధ విటల్ దుర్గంపాడు మండల కేంద్రంలో శ్రీరామ అవదు ఆశ్రమాన్ని స్థాపించి భక్తులందరినీ కన్నబిడ్డల్లాగా చూసుకునే వారిని వ్యక్తిగతంగా,వృత్తి రంగంలో ఎదురైన ఎన్నో కష్టాలను అధిగమించేందుకు అవధూతమ్మ ఆశీస్సులతో భక్తులకు అండగా నిలిచారన్నారు. జీవించి ఉన్నప్పుడు గురువు చెప్పినట్లుగా భౌతిక దేహనంతరం దైవరూపములను వెన్నంటి ఉండి భక్తులందరినీ అనునిత్యం సంరక్షిస్తున్నారన్నారు. గురు నామస్మరణముతో గురుకృపతో తమంత వివిధ ఉద్యోగ వ్యాపార రంగాల్లో స్థిరపడి కొందరు ఇతర దేశాల్లో ఉన్నత స్థానంలో కూడా ఉన్నారని తాము పొందిన గురు కృప కటాక్ష వీక్షణాలను అందరికీ లభించేలా ఉద్దేశంతో భక్తులందరము కలిసి గురు హరినాధ విటల్ గారి పంచలోహ విగ్రహ ప్రతిష్ట చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 22 శనివారం 6 గంటలకు ఉదయం మంగళ వాయిద్యం తోరణ బంధనము యాగ ప్రవేశం, ఏడు గంటలకు గణపతి పూజతో ప్రారంభమై పలు పూజలు నిర్వహిస్తారన్నారు. 23 ఆదివారం ఉదయం 7 56 నిమిషాలకు హరినాధ విటల్ పంచలోహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకి అన్న సమారాధన జరుపబడునన్నారు. గురువు చూపించిన మార్గంలో నిత్యం కష్టాల్లో ఆయన పేరు తలుచుకోగానే కష్టాలు తొలగి వెంటనే ఫలితాలు వస్తున్నాయని ఈ విగ్ర ప్రతిష్టకు ఇతర దేశాల్లో ఉన్నవారు ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు వారం రోజులు క్రితమే ఈ ఆశ్రమానికి వచ్చి స్వయంగా పలు సేవా కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగిందన్నారు. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో అడుగులు వేయటం ఆయన మాటలు తమకు ఎంతగానో ఊతమిచ్చి ఒక స్థాయికి చేరుకున్నామని అన్నారు. తమ వంతుగా పదిమందికి మేలు జరగాలని కోరుకునే మహోన్నతమైన వ్యక్తి విగ్రహం ప్రతిష్ట కొరకు తాము పనిచేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మండలంలో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

### జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి



అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్‌అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్ళు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్‌అండ్‌బి ఈఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్



తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి, కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్ వర్కర్స్ ఆత్మీయ సమ్మేళనం

### ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్

*చంద్రుగొండ ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపా అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోపాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు. కార్యదర్శులు హాజరై నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పరిచయ కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ప్రతి ఎలక్ట్రిషన్ తీసుకొని ఉండాలి అన్నారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాన్ని ప్రతి ఎలక్ట్రిషన్ తెలుసుకోవాలని సూచించారు ప్రమాద బీమా కింద ఇచ్చే ఆరు లక్షల రూపాయలు కాకుండా



ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ అందరూ కలిసి ఒక సంఘంలో ఏర్పడటం మంచిదన్నారు ఎందుకంటే ఎలక్ట్రీషియన్ కు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు యూనియన్ లో ఉంటే న్యాయం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా మండల అధ్యక్షులు ఆసిఫ్ మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ నాణ్యమైన పనిని కస్టమర్ కు కనపరిస్తే వారు వేరే ఊరు నుండి ఎలక్ట్రిషన్లను పిలవడానికి ఇష్టపడరు అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు దీన్ని దృష్టిలో పెట్టుకుని కస్టమర్లే దేవుళ్ళుగా భావించి కస్టమర్లను గౌరవించి జాగ్రత్తలు పాటిస్తూ పనిచేయాలన్నారు అలానే ఈ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర మరియు జిల్లా. మండలాల. నాయకులకు మా మండల ఎలక్ట్రిషన్ యూనియన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జి జూలూరుపాడు మండల అధ్యక్షులు సుగుణ రావు ప్రధాన కార్యదర్శి నరేష్ చంద్రుగొండ మండల ఉప అధ్యక్షులు బాబురావు ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేంద్ర ప్రసాద్ నజీర్ హైమద్ హబీబ్ రమేష్ లక్ష్మణ్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ ఈ ఈ



*చంద్రుగొం డ ప్రభాత వార్త*

చంద్రుగొండ లోనే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం ఐటీడీఏ ఈ ఈ చంద్రశేఖర్ సందర్శించినారు పాఠశాలలోని పై అంతస్తులోని మూడు గదులలో పై పెచ్చులు ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది ఇటీవల ఐటీడీఏ పీవో రాహుల్ పాఠశాలను సందర్శించారు పాఠశాలలోని గదుల్లాలో పై పెచ్చులు పడుతున్నాయని వర్షాకాలంలో ఇబ్బందికరంగా ఉందని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత తెలిపారు పి వో ఆదేశాల మేరకు ఈ ఈ చంద్రశేఖర్ డి ఈ బాపనయ్య ఏ ఈ సుబ్బరాజులు పాఠశాలను సందర్శించినారు ఈ సందర్భంగా ఈ ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిపాదనలు తయారుచేసి పిఓపి తెలియజేస్తామన్నారు నిధులు మంజూరు కాగానే పాఠశాల మరమ్మత్తు పనులు చేపడతామన్నారు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత ఈఈ చంద్రశేఖర్ కు తెలియజేశారు

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చర్యలు

### - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు చేపట్టామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 283.7 మెగావాట్లు 10.02.2025 రోజున 5.623 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని, రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు 120 ఏర్పాటు చేశామని, ఆలాగే 50 ట్రాన్స్ఫార్మర్ల సామర్ధం కూడా పెంచామని, 33/11 కెవి సబ్ స్టేషన్‌లలో కొత్తగా 5 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, 4 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్ధం కూడా పెంచామని వివరించారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 2 ఇంటర్ లింకింగ్ లైన్లును ఏర్పాటు చేశామని చెప్పారు. అవసరం మేరకు కొత్త ఫీడర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన రవితేజ

*ములకలపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

శాసనసభ్యులు జారె ఆదినారాయణను గురువారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ కలిశారు. హైదరాబాద్‌లోని మూడు రోజుల జరిగన శిక్షణ శిబిరాలలో రవితేజ పాల్గొన్నారు. శిక్షణ శిబిరాలు ముగిసిన నేపథ్యంలో జారెను కలుసుకున్న ఆయన పలు అంశాలపై మాట్లాడారు. అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని జారె అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన విభాగం కీలకంగా పనిచేయాలన్నారు.

# జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా తోటమల్ల

**- జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్... అశోద భాస్కర్**

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా తోటమల్ల రమణమూర్తిని నియమించినట్లు జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జ్ అశోద భాస్కర్ వెల్లడించారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని మాల మహానాడు కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశోద భాస్కర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులుగా చర్ల మండలానికి చెందిన తోటమల్ల రమణమూర్తిని నియమించినట్లు తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతం కోసం నూతన అధ్యక్షుని నియామకం చేపట్టినట్టు




తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై దశల వారి ఆందోళనలు చేపట్టడం కోసం భవిష్యత్తులో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు సంఘాన్ని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేసే దానిలో భాగంగా జిల్లావ్యాప్తంగా పర్యటించి మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, జిల్లా కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కారంపూడి సాల్మన్, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు సెనగ ప్రభాకర్, జీవి రత్నం, జెట్టి మోహన్, దాసరి అశోక్, కేండెం రాము, గండూరి సంజీవరావు, తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ, పల్లంటి హరీష్, నిట్ట అబ్బులు, రుంజా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల రామక్క దేవుడు వనం నుంచి జనంలోకి

**గద్దెల పైకి కొలువుదీరిన వనదేవదేవుని దర్శించుకున్న జిల్లాలో ముగ్గురు శాసనసభ్యులు కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు ,తెల్లం వెంకట్రావు,**

*ఆళ్లపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

కొమరం వారి వేలవెలుపు అయిన రెక్కల రామక్క దేవుని జాతర మూడో రోజు గురువారం ఆదివాసి గిరిజన సంప్రదాయాలతో మారు మోగిన రామక్క జాతర అంబరాన్ని అంటిన రెక్కల రామక్క దేవుడు జాతర మండలంలో మర్కోడు గ్రామంలో పెద్దూరు గ్రామంలో మహా అద్భుతంగా ఒక పండగ వాతావరణం లో జన



సమూహంతో ఆలయ ప్రాణంగం నిండిపోవడంతో రంగురంగుల లైటింగ్ మధ్యలో డప్పుసప్పుల మధ్య గిరిజన నృత్యాలతో పాండవుల గుట్ట నుండి వన దేవతను ఆలయ పూజారులు వడ్డెలు గిరిజన నృత్యాలతో డోలు చప్పుల మధ్య ఎదురుకోలతో ఎదుర్కొని వన



దేవతను గద్దెలపై తీసుకువచ్చి కొలువు తీర్చా రు. ఈ మహా అద్భుతంగా జరిగే రెక్కల రామక్క దేవుడు జాతరకు కొమరం వారు వంశీయులు వరంగల్ భూపాలపల్లి ఖమ్మం ములుగు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ మహా జాతరకు కొమరం వారి వంశీయులు ఆయన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



తన కుటుంబ సభ్యులతో 18 వ తారీకు నుంచి పాల్గొని జాతర కార్యక్రమాలలో వచ్చే భక్తులు కోసం నిత్యం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఎవరికి ఏ భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయం టీం బృందాన్ని జాగ్రత్తలు తీసుకోవడం డప్పు చప్పుల నృత్యాలతో పాటు దేవుని కార్యక్రమంలో నిమగ్నమై పాల్గొన్నారు. వీరితో పాటుగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు డిఎస్పి చంద్రబాను రెక్కల రామక్క దేవుని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. పోలీసు వారి సహకారంతో ఈ మహాజాతర్లో భక్తులకు ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకున్నా రు ఇంత మహా జాతర వైభవంగా జరిగేందుకు కొమరం వంశీయులు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు కొమరం వెంకన్న కొమరం సత్యనారాయణ కొమర రామ్మూర్తి కొమరం ప్రభాకర్ మైపతి అరుణ్ కుమార్ కొమరం వెంకటేశ్వర్లు వెంకటకృష్ణ కొమరం సతీష్ ఈ రెక్కల రామక్క దేవుని జాతర సందర్భంగా కొమరం రాంబాబు ఆధ్వర్యంలో పీటీలు వెంకటనారాయణ బృందం తో ప్రత్యేక టీం ఏర్పాటుచేసి ఆటల పోటీలు ఏర్పాటు చేయడంతో ప్రత్యేక పాత్ర వహించారు మండలంలో మహాద్భుతంగా జరిగే రెక్కల రామక్కా దేవుడు జాతరకు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడులు

*కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

పిందె దశలో మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టి మంచి ఆదాయాన్ని పొందవచ్చునని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎంవీ మ ధుసూదన్ అన్నారు. కామేపల్లి మండలం గోవింద్రాలలో గిరిజన రైతు బానోత్ లక్ష్మణ్ మామిడి తోటను స్థానిక ఉద్యాన అధికారి వేణు, వ్యవసాయ విస్తరణాధికారులతో కలిసిగురువారం పరిశీలించారు. ఈ సమయంలో మామిడిలో తగిన జాగ్రత్తలు పాటించి సరైన మోతాదులో ఎరువులు, నీటి యాజమాన్యంతో మంచి దిగుబడులు పొందవచ్చునని తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# హీరో సందీప్ కిషన్ పీపుల్ స్టార్ బిరుదును మార్చుకోవాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



సినీ చిత్ర పరిశ్రమలో పీపుల్ స్టార్ అని పలకగానే అది సామాజిక, అభ్యుదయ చిత్రాల దర్శకుడు హీరో ఆర్ నారాయణ మూర్తి పేరు గుర్తుకొస్తుందని పాటల రచయిత జలాల్ అన్నారు. మొదటి సినిమా నుంచి ప్రస్తుతం సినిమాల వరకు ఎక్కడా కమర్షియల్ అంగుళాలు ఆర్భాటాలు పెట్టకుండా సామాన్య కళాకారులను తీసుకొని ప్రజా సమస్యల చర్చను సినిమాల ద్వారా పెడుతూ నికాసుగా సినిమాలు తీస్తున్న హీరో నారాయణ మూర్తి అన్నకు ఉన్నది కేవలం పీపుల్ స్టార్ట్ తెలుగు మాత్రమే దానిని కూడా హైజాక్ చేయాలనుకోవడం తెలుసో తెలియకో మజాకా సినిమా ద్వారా పీపుల్ స్టార్ అనే బిరుదును సందీప్ కిషన్ పెట్టుకోవడం బాధాకరం అని ఆయన అన్నారు. పీపుల్ స్టార్ అనే బిరుదు నారాయణమూర్తి అన్న ఉండగా ఇంకొకరు పెట్టుకోవడం అభ్యంతరకరమే అని అది నారాయణమూర్తి పెద్ద మనసుతో ఒప్పుకున్న అడిగి పెట్టుకున్న అది ఆమోదయోగ్యం కాదని ఎందుకంటే మెగాస్టార్, పవర్ స్టార్, రెబల్ స్టార్ ఇలా ఈ స్టార్లు కూడా ఇతరులు పెట్టుకుంటే ఒప్పుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.

# శివ కల్యాణం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె



*ములకలపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ములకలపల్లి శివాలయంలో జరుగు శివ పార్వతుల కల్యాణం వాల్ పోస్టర్‌ను గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. శివాలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే జారెను ఆయన స్వగ్రామం గండుగులపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఎమ్మెల్యే జారెను శాలువాలతో సత్కరించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ అనతికాలంలో ఆలయ అభివృద్ధి శరవేగంగా జరగడం పట్ల కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరాటి ప్రసాద్, సభ్యులు పువ్వుల మంగపతి, బండి కొమరయ్య, ఆలయ అర్చకులు సురేష్ శర్మ, గాదె తిరుపతి రెడ్డి, ఎల్ రాము, రాంబాబు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థలం సమస్యపై వృద్ధురాలు ధర్నా

## సమస్యపై నోటీసులు జారీ చేసామన్న తాసిల్దార్

*మధిర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

తన భూమిని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించడం లేదంటూ సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో సదరు బాధితురాలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నాకు దిగింది. మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన కనకపుడి కరుణమ్మ (68) అనే వృద్ధురాలికి గ్రామంలో ఇంటి స్థలం ఉంది. ఈ స్థలాన్ని అన్యులు ఆక్రమించుకొని తనకు అన్యాయం చేశారని పేర్కొంటూ ఇటీవల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసింది. అయితే ఈ విషయమై తనకు న్యాయం జరగడం లేదని సిపిఎం నాయకులను సంప్రదించింది. దీనిపై తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబును ఆ పార్టీకి చెందిన మండల నాయకుడు మల్లారం గ్రామ మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర కు విషయమై తాసిల్దార్ వివరణ ఇచ్చారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆక్రమణంలో ఉన్న వారికి 15 రోజుల గడువుతో నోటీసులు జారీ చేయడం జరిగిందని, సరైన ధృవపత్రాలతో సంప్రదించాలని కోరామని గడువు




తీరిన తర్వాత ఇరుపక్షాల మధ్య నెలకొన్న సమస్యలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. అయినప్పటికీ గురువారం సిపిఎం పార్టీకి చెందిన నాయకులు మంద సైదులు పడకంటి మురళి, శీలం నరసింహారావు, రాధాకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో వృద్ధురాలితో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నాకు దిగారు. దీంతోపాటు సిపిఎం నాయకులు తమ గ్రూపుల్లో సోషల్ మీడియా వేదికగా స్థానిక డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని చెప్పడం ద్వారానే బాధితురాలికి న్యాయం చేయడం లేదంటూ ఆ పోస్టింగ్లు లో పెట్టారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ రాంబాబు కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులతో మాట్లాడుతూ, ఫిర్యాదు మేరకు నిబంధనలకు అనుగుణంగా తమ పరిధిలో నోటీసులు జారీ చేయడం



జరిగిందని గడువు ముగియందున చర్యలు తీసుకోలేదని ఇటువంటి తప్పుడు ప్రచారాలు నిరసన ధర్నాలు చేయడం సరైంది కాదని సిపిఎం నాయకులకు హితవు పలికారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా సరైన వివరణ తీసుకోకుండా ఇష్టానుసారంగా పోస్టింగులు పెట్టడం వార్తలు రాయడం చేయవద్దని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు కోరారు. కాగా వృద్ధురాలికి సంబంధించిన అంశంపై ఈనెల 22 వరకు గడువు ఇవ్వడం జరిగిందని అనంతరం ఇరుపక్షాల వద్ద ఉన్న ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పేర్కొన్నారు. ఖండించిన కాంగ్రెస్ నాయకులు: సిపిఎం నాయకులు వృద్ధురాలి సమస్యపై మల్లునందిని పేరుతో అసత్య ప్రచారాన్ని చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషోర్ తో పాటు నాయకులు తీవ్రంగా ఖండించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మృతుడు ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన డి ఎం.

*చిట్యాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన హమాలి కార్మికుడు ఆరేపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ పి. రాములు, ఆఫీస్ సూపరిండెంట్ గంగాధరి రాజులు గురువారం పరామర్శించి, ఓదార్చారు. హమాలీ కార్మికుడు ఎల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. వారి వెంట హమాలీలు సరి గొమ్ముల సురేష్, కటుకూరి కుమార్, శీల పాక నాగరాజు ఉన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



*గణపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సొసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో s ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం కుమారస్వామి సదానందం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

*మహాముత్తారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్లాగూడెంలో గురువారం ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతరను జాతర నిర్వాహలు బుధవారం సారలమ్మ ను గద్దెల వద్దకుతీసుకువచ్చారు. సమ్మక్కను రాళ్లవాగు నుండి లక్ష్మి దేవరాతో బభజన్రతిలతో పూజలు నిర్వహించి గద్దెల వద్దకు తీసుకువచ్చారు. శివాసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు తండోపా తండాలుగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసారు. దేవతలకు కానుకలు, టెంకాయలు మొక్కులు సమర్పించుకున్నారు. కుటుంబ సభ్యులందరు యోగ గ్షిమాలతో ఉండాలని దేవతలను వేడుకున్నారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణపై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నివేదికలు అందచేయాలని తెలిపారు.



పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో తరలించొద్దని భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యూలేటర్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. విద్యార్థులను నిశిత పరిశీలన తదుపరి మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోనికి అనింతించాలని అన్నారు. తనిఖీకి వచ్చే అధికారులకు కూడా సెల్ ఓపెన్స్ అనుమతి ఉండదని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా. పరీక్ష వ్రాయడానికి అనువైన వాతావరణంతో పాటు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవి తదితరులు. పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నాం

**మాజీ పిఎసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

*గణపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపైమంత్రికోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని గణపురం మాజీ పిఏసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. భూపాలపల్లిలో బుధవారం జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలోతెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్యకు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలీసులు చెప్పున్నప్పటికి , కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు...

# ఢిల్లీ సిఎంగా రేఖా గుప్త ఎన్నిక పట్ల హర్షం

**దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్యకులానికి చెందిన రేఖా గుప్త ఎన్నిక కావడం పట్ల దమ్మపేట ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు దమ్మపేట వాసవిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్‌ల ఆధ్వర్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ అయిన రేఖాగుప్త చేత ప్రమాణ స్వీకారం చేయించడం పట్ల దేశ ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ దారా ప్రసాద్, వాసవిక్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సభ్యులు మాడా లక్ష్మినారాయణ, నాగేశ్వరావు, సాయిరామ్, వినోద్, రాధాకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను చైతన్యపరచాలి

**- జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

ప్రతిఒక్క హరితదళం తమ పాఠశాల విద్యార్థులనే కాకుండా గ్రామాల్లోని ప్రజలను పర్యావరణంపై చైతన్యపరచాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం సాంబాయిగూడెం ఉన్నతపాఠశాలలో నిర్వహించిన నేచర్‌క్యాంప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రకృతి కోపాన్ని ప్రపంచంలో ఎవ్వరూ తట్టుకోలేరని, ఇందుకు ఇటీవల జరిగిన అమెరికా, ఫ్రాన్స్ దేశాల్లోని ఘటనలే నిదర్శనమన్నారు. ప్రకృతిపట్ల ప్రేమా, అభిమానం ఉంటే మానవులకు క్షేమమని అన్నారు. ఈ నేచర్‌క్యాంప్‌లో భాగంగా విద్యార్థులను భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు(బీటీపీఎస్), బుగ్గ అటవీప్రాంతం, రామానుజవరంలోని గోదావరి పరీవాహక ప్రాంతం, పేరంటాళ్ల చెరువు తదితర ప్రాంతాలకు తీసుకెళ్లినట్లు, అన్ని అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, హెచ్‌ఎం శ్రీలత, గైడ్ టీచర్ బి.కోటేశ్వరరావు, రామిరెడ్డి, రాము, కోటేశ్వరరావు, రామారావు, పరమయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఈపీ ఆపరేటర్లకు మళ్లీ టెస్ట్ పెట్టాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు హెచ్‌ఎంఎస్ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో టెస్ట్‌లో ఫెయిలైన ఈపీ ఆపరేటర్లకు మళ్లీ టెస్ట్ నిర్వహించాలని కోరుతూ మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రెటరీ జి.రమేష్, ఈపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల ఇలవేల్పుమోతె గడ్డ వీరభద్రుడు

**-కాకతీయుల నాటి దేవాలయం**

**-గోదావరిలో కాలిపడక, పడవ ప్రయాణం**

**-భక్తుల కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి**

**-భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు**

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:**





పవిత్ర గోదావరి నది మధ్యలో మోతెగడ్డ దీవిలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుస్వామి గిరిజనుల ఇలవేల్పుగా కొలుస్తుంటారు.

గౌతమీ పదీ ద్వీపంలో వెలసిన వీరభద్రుని ఆలయానికి శివరాత్రి రోజున భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూల నుంచే కాకుండా పక్కనే ఉన్న ఆంధ్ర, ఒరిస్సా, చత్తీస్ఘడ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వస్తారు. ఈ ద్వీపం చుట్టూ నీరు ఉన్నప్పటికీ గౌతమీనది ఎంత ఉదృతంగే ప్రవహిస్తున్నప్పటికీ ఈ ద్వీపంలోని ఆలయంలోకి చుక్కనీరు కూడా



రాకపోవడం విశేషం. ఈ ద్వీపం గోదావరి పెరుగుతుంటే దానికీ అనుగుణంగా ఎత్తు పెరుగుతుందని, ఇది వీరభద్రుని మహత్యమని భక్తుల విశ్వాసం. శివరాత్రి పర్వదినాన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కాకతీయుల నాటి ఆలయం కావడంతో దేవాలయం నిర్మాణంలో మార్పులు, చేర్పులు కొద్దిగా చేసినప్పటికీ భక్తుల సౌకర్యార్థం శాశ్వత ఏర్పాటులు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతుంటారు.

**-గోదావరిలో కాలినడకన, పడవ ప్రయాణం**

మోతె గడ్డ వీరభద్రుని దర్శించుకునేందుకు భక్తులు గోదావరిలె పడవలలో, కాలినడకన ప్రయాణం చేసి ఆలయానికి చేరుకుంటారు. ఈ ఆలయానికి వెళ్లాలంటే మోతె పుష్కర ఘాట్ నుంచి పడవలలో వెళ్లాలి, అలాగే భద్రాచలం నుంచి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న చెన్నంపేట, చింతలగూడెం గ్రామాలకు చేరుకుని అక్కడి నుంచి గోదావరి నది ఒడ్డున కాలినడకన ఆలయానికి చేరుకోవాలి.

**-భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి**



భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి, గిరిజనుల ఇలవేల్పుగా కొలబడుతున్న శ్రీభద్ర కాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇక్కడికి ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, సమీప రాష్ట్రాలైన ఆంధ్ర, చత్తీస్ ఘడ్, ఒడిశా, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. శివరాత్రి పర్వదిన రోజు స్వామి వారిని భక్తులు దర్శించుకుని రాత్రి అంతా జాగారం చేసి అర్ధరాత్రి జరిగే స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి మరుసటి రోజు తిరిగి భక్తులు ఇళ్లకు వెళ్లాతారు.

**-భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు**

**-ఆలయ కార్యనిర్వాణాధికారి జి.సుదర్శన్**



ఫిబ్రవరి 25 మంగళవారం మాఘ బహుళ త్రయోదశి నుండి 02 మార్చి 2025 ఆదివారం ఫాల్గుణ శుద్ధ తదియ వరకు జరిగే శ్రీ వీరభ్రద స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి జి సుదర్శన్ అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని, 26 బుధవారం రాత్రి 10గంటల 30నిముషాల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు శ్రీ భద్రాకాళి సమేత శ్రీ వేరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం కళ్యాణ మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్డులు, స్నానాల వాటికలు ఏర్పాటు చేస్తున్నామని, రహదారి బాట మార్గంలో సైతం మంచి నీటి సదుపాయాలను, ఫైర్, గజా ఈత గాళ్లను అందుబాటులో ఉంచుతామని అన్నారు. విద్యుత్ సౌకర్యం కోసం దేవస్థానం అధికారులు ద్వార జనరెటర్స్ ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

**సారపాక ,ఫిబ్రవరి 20 ,ప్రభాతవార్త:**

సారపాక గ్రామ శివారులో అక్రమంగ నిల్వ ఉంచిన ఇసుకను లారీ లో లోడ్ చేసుకొని వెళ్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి పట్టుకుని కేసు నమోదు చేశారు.

# 24 న వాహనల లక్కీడ్రా

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని వర్క్ షాప్ లో 3టి ప్లాట్ఫారం ట్రక్, క్వాలిటీ డిపార్ట్ మెంట్ లో 2 డబ్ల్యూ డి నాన్ ఎ.సి క్యాంపర్ జీపు మరియు ఏరియా ఇంజనీర్ (ఇ అండ్ ఎం) ఆఫీస్ లో 70 హెచ్ పి లేదా అంతకంటే ఎక్కువ కెపాసిటీ డీజిల్ వర్షన్ ఏసి కార్ నందు అద్దె వాహనల కొరకు దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 24 వ తేదీన సా.04.00 గంటలకు జి.యం కార్యాలయం లో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని, ఏరియా జి.యం. వి.కృష్ణయ్య తెలిపారు. ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని, కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# బాలమేళాలు విద్యార్థుల కనీస సామర్థ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తాయి

**-ఎంఈవో టీ.రమ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని శ్రీనన్నపనేని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను గురువారం నిర్వహించారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ. రామకృష్ణ మాట్లాడుతూ .. ఎఫ్‌ఎల్‌ఎన్ ద్వారా వెనుకబడిన పిల్లల యొక్క సామర్థ్యాలను వెలికి తీయవచ్చునని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి టీ. రమ మాట్లాడుతూ బాలమేళాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల కనీస సామర్థ్యాలు వెలికి తీయవచ్చునని, విద్యార్థుల మధ్య పాఠశాలల మధ్య స్నేహపూర్వక పోటీ తత్వాన్ని ఏర్పరచవచ్చని తెలియజేశారు. ఉపాధ్యాయులు అందరు అంకితభావంతో పని చేస్తూ అందరు పిల్లలు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాల గా ఎన్నికైన, "మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ " పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ, ఎస్‌ఆర్‌ఎన్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రమేష్ చంద్, కృష్ణకుమారి,ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్స్ ఉపాధ్యాయులు,సీఆర్‌పీ రామకృష్ణ, గోపి కృష్ణ, ఎంఆర్‌సి సిబ్బంది విజయ్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ**

**27న నిర్వహించు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ**



**ఖమ్మం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 730 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఓటర్ సీక్రెసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీల నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని మన సామర్థం నిరూపించుకోవాలి**

**మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థకు ప్రత్యేక అభినందనలు**

**విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది**

**ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి20 :**

బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ, పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వికులకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం టౌన్



**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



### పూల రవీందర్ గెలుపు బహుజన కులాలకు దిక్సూచి

**ఖమ్మం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

బహుజన ఉపాధ్యాయ ఎన్నికల అభ్యర్థి పూల రవీందర్ గెలుపు బహుజన కులాల ఉద్యమాలకు దీక్షసూచి కాగలదని ఖమ్మం పట్టణం లోని మున్నూరు కాపు హాస్టల్ లో జరిగిన సమావేశములో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ అన్నారు బహుజన కులాల ఐక్యత రాజ్యాధికారం కారం వైపు అడుగులు వేయాలని దీనికి పూల రవీందర్ గారి గెలుపు చిహ్నం కావాలని అన్నారు హిందూ బీ సి మహా సభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్ మాట్లాడుతూ బీ సి ఉద్యమాలు రాజి పడుతూ ఉద్యమాలు గతములో నడిపారు అని ఇక ఆ ఉద్యమాలకు చమర గీతం పాడి కసి పట్టుదల సమస్య సాధనకు తిరుగు లేని పోరాటలకు సిద్ధం అవుతున్న తరుణం లో మ్మెల్సీ ఎన్నికలు వచ్చాయాని ఈ ఎన్నికలలో బీ సి వాదాన్ని గెలిపించు కోవలిసిన అవసరముందని అన్నారు బీ సీ లు ఎస్ ఈ ఎస్ టీ లు ఒక్కటి కావలిసిన అవసరమున్నదని ఈ ఎన్నికల గెలుపుతో ఆ ఉద్యమాలకు ఊపు ఇచ్చిన వారం అవుతామని అన్నారు సమావేశం అతిథులుగా హిందూ బీ సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ పటేల్, పరికి పండ్ల అశోక్ నేత లు పాల్గొనగ సమావేశం కు ఆకుల గాంధీ అధ్యక్షత వహించగా మేకల భిక్షమయ్య, పాల్వంచ రామరావు, పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

### సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

**హాజరైన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్**

**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



ఖమ్మం నగరం 5వ డివిజన్ యూపీహెచ్ కాలని లోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ గోర్ బంజారా ఎం ప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తి తో గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం, సమాజ మార్పు కోసం నవసమాజ నిర్మాణం కోసం విద్య, వైద్యం, పశుపోషణ, స్థిరనివాసం, తండా రాజ్యం, కులకట్టుబాట్లు, స్త్రీలను గౌరవించడం, ఇతరులకు సహాయం చేయడం, గోర్ భోలి, గోర్ దుస్తువులను కాపాడాలని, విజ్ఞానాన్ని వెతకాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భోదించాడని వారు నిర్దేచించిన మార్గంలో రాష్ట్రము లోని గోర్ బంజారాలంతా ఐక్యమై రాబోవు తరాలకు మంచి మార్గాన్ని భవిష్యత్ ను చూపుతూ మన కాళ్ళ పై మనం నిలబడేలా సహకారం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బానోత్ కిషన్ నాయక్ ను, తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షులు మరియు రాజకుమార్ లను అభినందిస్తు కొనియాడారు . ఈ కార్యక్రమం లో పాల్గొన్న గోర్ బంజారా మరియు బహుజన నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## సింగరేణి డైరెక్టర్(పీపీ)ని కలిసిన ఏఐటీయూసీ నేతలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లును కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కమిటీ కార్యదర్శి వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో కలిసినట్లు గురువారం తెలిపారు. ఇటీవల నూతన డైరెక్టర్‌గా కొప్పుల వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, డి.సురేందర్‌రావు, రాజశేఖర్, కుమారస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**



మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడుకోలు పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీఓ వరప్రసాద్, ఎమ్ఈవో వీరాస్వామి, సీతారాంపురం స్కూల్ హెచ్ఎమ్ మేరీశ్రీ, మల్లెలమడుగు హెచ్ఎమ్ గోపీవరప్రసాద్, సెక్రటరీ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలకు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రిపరేషన్ చేపట్టాలని మరియు సరైన క్రమశిక్షణ, సమయపాలన, బుద్ధి వికాసం, నైపుణ్యాలను ఉపయోగించి ఉత్తీర్ణులు అవ్వడానికి తగిన సూచనలు, సలహాలు వక్తలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.శేషుబాబు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీదేవి సడాలమ్మ జాతర

### -వనదేవత రాకతో పోటెత్తిన భక్తజనం

**పినపాక ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

మండల కేంద్రం శివారులో సంక, వడియాల,బచ్చు వంశస్తుల ఆధ్వర్యంలో తరతరాల నుంచి నిర్వహిస్తున్న శ్రీ శ్రీదేవి సడలమ్మ తల్లి జాతర అత్యంత వైభవంగా నిర్వించబడుతుంది. జాతరలోనే ముఖ్య ఘట్టమైన అమ్మవారు గట్టు నుంచి గద్దెల మీదకు వచ్చే కార్యక్రమం గురువారం జరిగింది.డప్పు వాయిద్యాలతో, శివసత్తుల నృత్యం,పూనకాలతో పడిగల విన్యాసాలతో జాతర ప్రాంగణమంతా భక్త జనంతో నిండిపోయింది. జాతరకొచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోన్నారు.జాతర మహోత్సవ కార్యక్రమానికి స్థానిక మండల తాసిల్దార్ అద్దంకి నరేష్,రెవెన్యూ సిబ్బంది పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి తరిస్తున్నామని ఆనాటి నుంచి మండల చుట్టుపక్కల నుంచి ఆశేష భక్తజనం ఈ జాతర మహోత్సవానికి హాజరై అమ్మవారి కృప కు పాత్రువుతున్నారని తెలిపారు.శ్రీ శ్రీదేవి సడాలమ్మ జాతర మహోత్సవం భక్త జనంతో పూజలు అందుకోని అమ్మవారు తిరిగి గట్టుకు చేరుకోవడంతో జాతర మహా ఘట్టం ముగుస్తుందని వారు తెలిపారు.



## ఈపీ ఆపరేటర్లందరికీ ప్రమోషన్లు ఇవ్వాలి



### - మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

సింగరేణి సంస్థ యాజమాన్యం ఇటీవల ఈపీ ఆపరేటర్లకు డీగ్రేడ్ టెస్టులు నిర్వహించిందని అందులో కొందరు ఆపరేటర్లను డీగ్రేడ్ టెస్ట్ ఫెయిల్ చేసిందని వెంటనే గ్రేడ్ టెస్ట్ ఫెయిల్ చేసిన ఆపరేటర్లందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలిచిన తర్వాత మణుగూరు ఏరియాలో 100ఈపీ ఆపరేటర్ పోస్టులు అవసరమని యాజమాన్యాన్ని ఒప్పించి ఆపరేటర్ పోస్టులను భర్తీచేయించామన్నారు. అందులో మొదటి గ్రూపు ట్రైనింగ్ పూర్తిచేసుకొని డీగ్రేడు ప్రమోషన్‌కు సిద్ధంగా ఉన్నారని, ఈ క్రమంలో గ్రేడ్ టెస్ట్‌లకు వెళ్లిన ఈపీ ఆపరేటర్లకు లేనిపోని కొర్రీలు పెట్టి కొందరిని ఫెయిల్ చేసిందన్నారు. అందరినీ పాస్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎంవీ.రామనర్సయ్య, మేకల ఈశ్వరరావు, జి.పుల్లారావు, నాగరాజు, సురేందర్, గంగాధర్‌రావు, సురేంద్రరావు, కుమారస్వామి పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసకు వితరణ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు శ్రీశ్రీనివాసన్‌మునిస్వామిఅండ్‌రాధాఅద్దంకి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఇప్పటివరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7లక్షల 70వేల ఖరీదుచేసే పిల్లలకు సంబంధించిన అన్నివసతులు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు ఉల్లెందుల సురేష్, తూముల శ్రీనివాస్, దుర్గ్యాల సుధాకర్, జంపాల శ్రీనివాస్, నాసర్‌పాషా, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు 14టైర్స్ టిప్పర్‌లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

మణుగూరు జైసింగరేణి 14టైర్స్ టిప్పర్‌లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా దుగ్గెంపూడి ఈశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తటవర్తి నాగభూషణం, కోశాధికారిగా తేవర్ల శాంతకుమార్, ఉపాధ్యక్షులుగా పితాని సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా చిమ్ముల రమేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా షేక్ అబ్దుల్‌హకీమ్, కమిటీ మెంబర్లుగా వంకా మల్లేష్, చప్పిడి వెంకటరమణ, బొడ్డు నరేష్‌లతో పాటు మరికొంతమంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తూ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ కోసం కష్టపడి పనిచేస్తామని, తమకు ఈ అవకాశం కల్పించిన ఓనర్లకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివసైదులు, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, సుబ్బారెడ్డి, జీవరత్నం, తూపూడి శ్రీను, గాండ్ల సురేష్, సాదిని సీతయ్య, రాంబాబు, సాంబ, చైతన్య, వెంకట్రావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణి హెల్త్‌క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గొల్లకొత్తూరు గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, వైద్యసిబ్బంది భవానీ, నందినీ, అంకురాజు, గ్రామస్తులు లింగయ్య, రమేష్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 22న ఆయుర్వేధ వైద్యశిబిరం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**



ఈ నెల 22న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సీఈఆర్‌క్లబ్ నందు ఉచిత ఆయుర్వేధ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ గురువారం తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అసంక్రమిత వ్యాదులపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ నగర్ నందు గురువారం అసంక్రమిత వ్యాదులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వరంగిని, వైద్యసిబ్బంది రాంప్రసాద్, రామలక్ష్మీ, రమణ, మనీషా తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్ బాలమేళా

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :**

మణుగూరు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మణుగూరు కాంప్లెక్స్ స్థాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ ట్యాలెంట్‌టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ సెక్రెటరీ బ్రహ్మయ్య, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ అందించాలి

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర త్రీఫేస్ విద్యుత్ అందించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు, ఇల్లందు మండల నాయకులు వజ్జ వీరభద్రం, ఏఐయుకెఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, శ్రీరామ్ కోటన్నలు డిమాండ్ చేశారు. గురువారం కొమరారం, పోలారం, సబ్ స్టేషన్ ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్తు ను ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేడు కరెంటు కోతలలో వోల్టేజి సమస్యలతో రైతాంగం సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లో వోల్టేజ్ సమస్య మూలాన ఎన్నో మోటర్లు కాలిపోతున్నాయని, కోతమూలాన కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులలో రైతాంగం మోటార్ల వద్దని రేయి పగులు అనేది లేకుండా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకొని తమ రక్తాన్ని చెమటగా చేసి పంటలు పండిస్తున్న రైతన్న ఎన్నో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు ఇస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న ఇబ్బందులను కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ ను ఇవ్వాలని, లేని యెడల జిల్లా స్థాయిలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్, బుర్ర లక్ష్మయ్య, ఇస్లావత్ కోటేష్, ధరావత్ దేవా, కోరం ముత్తక్క, అజ్మీర ప్రభాకర్, చందావత్ బాలు, గడ్డం రవి, కోడి కృష్ణ, భూక్య పాషా, కాంపాటి ఎల్లెందర్, కుంజ సమ్మన్న, సత్యం, గుగులోత్ భద్రు, కాంపాటి జగ్గులు, కాంపాటి ఎల్లెందర్, భయ్యా వెంకన్న, అజ్మీరా పవన్, కాంపాటి సందీప్, అజ్మీర రాంజీ, పల్లె రాములు, గూగులోతు వినోద్, ధరావత్ హరిలాల్, జాటోత్ బిక్క, మోదం రాంబాబు, తేలే లక్ష్మయ్య, భూక్య చిన్న తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీగా భద్రాద్రి జిల్లా కలెక్టర్

**-మండలంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ పర్యటన**

**-పార, పలుగు పట్టి మట్టి తవ్విన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



టేకులపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్న ఫారం చెరువు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.... వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులుగా పనిచేస్తున్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు వసతి కల్పిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ పలుగు పార పట్టి మట్టిని తవ్వికూలీలలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, పనిచేసే ప్రాంతం లో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోయగూడెంలో రైతు పకీర్ కు చెందిన పొలంలో ఆగస్టు నెలలో నాటి సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మునగ కాయలతో పాటు ఆకు ను కూడా పొడిచేసి అమ్మవచ్చని, రైతులు లాభదాయకమైన మునగ పంట పండించి ఆర్థికా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం చింతలంక గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని, వేసవిలో ఎండ ప్రభావం వల్ల మొక్కలు చనిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పొయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన మట్టి కట్టల పనిని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఎల్‌పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగరేణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల 49వ, వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు అనేక సహ పాఠ్య అంశాలలో కూడా మన జిల్లా, రాష్ట్రం, జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించడం సంతోషకరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యాన్సిసి, క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని తెలిపారు. ఇలా ముందంజలో ఉన్న ఈ పాఠశాలలకు రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే విద్యార్థి, విద్యార్థులను ప్రశంసిస్తూ మీరు కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వి. రమ, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండెంట్ సుధాకర్, ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, డివైపీఎం సునీల్, ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విష్ణు ప్రియ, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.






# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సూర పాపయ్య జాతర లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గుండాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని శెంబునిగూడెం గ్రామ పంచాయతీ కేంద్రంలో నిర్వహిస్తున్న కుంజ వారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ సూర పాపయ్య గారి జాతర మహోత్సవంలో పాల్గొన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు నిర్వహించిన వాలి బాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంజ వారి ఇలవేల్పు జాతరలో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందని ఆలయ అభివృద్ధి కి ఎలాంటి అవసరం ఉన్న తన వంతుగా సహాయం అందిస్తానని అన్నారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో తమ మొక్కులు చెల్లించుకోవాలని అన్నారు. అలాగే వాలిబాల్ టోర్నమెంట్ కి మొదటి బహుమతి రు.10016/ విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పి ఎస్ ఆర్, పివిఆర్ యువసేన కోఆర్డినేటర్ ఎస్.కె ఖధీర్, ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ పూనెం సమయ్య, మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, పోలెబోయిన బాబురావు, జర్పుల సక్రు, ఇస్రర్, బొంగు చంద్రశేఖర్, బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పలువురు ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గుండాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పర్యటన లో భాగంగా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య ఆరోగ్యం బాగోలేదని విషయం తెలుసుకుని గురువారం జగ్గాయిగూడెం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి అధైర్య పడదని ఎలాంటి అవసరం ఉన్న మీకు నేను అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం గుండాల మండల కేంద్రానికి చెందిన దేవసాని లక్ష్మయ్య ఇటీవల అనారోగ్య కారణం తో మరణించిన విషయం తెలుసుకుని ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి లక్ష్మయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పి ఎస్ ఆర్, పి వి ఆర్ యువసేన కోఆర్డినేటర్ ఎస్.కె ఖధీర్, ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ పూనెం సమయ్య, మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, పోలెబోయిన బాబురావు, జర్పుల సక్రు, ఎస్.కె ఇస్రర్, బొంగు చంద్రశేఖర్, బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాతృ భాషాసేవలో ప్రభాకరాచార్యులు

**-వండర్ బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్సులలో స్థానం**

**-పలు సదస్సుల్లో పత్ర సమర్పణలు**

**-తానా, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థల ప్రశంసలు**

**-తెలంగాణా ఉత్తమ సాహితీవేత్త పురస్కారం**



అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

సాహిత్యం మార్పుని కోరుకుంటుంది. ప్రగతిని ఆహ్వానిస్తుంది. ప్రజ్ఞాచేతన్యాన్ని పురిగొల్పుతుంది. సాహిత్యం ద్వారా ప్రజ్ఞాచేతన్యాన్ని కల్గించి తద్వారా మానవ ప్రగతిని ప్రోది చేయడమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తన వాణిని వినిపిస్తూ, తెలుగుభాషా సేవతో ఇనుమడింపచేస్తున్నారు పట్టణానికి చెందిన కవి, రచయిత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు. వృత్తిరీత్యా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సి.ఆర్.పి గా విధులు నిర్వర్తిస్తూనే ప్రవృత్తిగా సాహితీ సేవను చేస్తూ తెలుగు భాషాభివృద్ధికై విశేష కృషి చేస్తున్నారు. నేడు అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సందర్భంగా వీరిపై వార్త ప్రత్యేక కథనం. వివిధ పత్రికలలో వీరి విమర్శనాత్మక వ్యాసాలు, పుస్తక సమీక్షలు, ఆధ్యాత్మిక వ్యాసాలు, కవితలు ప్రచురితమయ్యాయి. వివిధ సంకలనాల్లో వీరి రచనలు ఉన్నాయి. వీరి మొదటి పరిశోధనా గ్రంథం శతకసాహిత్యంలో మణిపూస కాళికాంబా సప్తసతి అను గ్రంథంను కలకత్తాలోని రాజారామమోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంస్థ కొనుగోలు చేసి అన్ని కేంద్ర, ప్రాంతీయ గ్రంథాలయాలలో నిక్షిప్తం చేసింది. 2009లో తొలిసారిగా ప్రచురించ బడిన ఈ గ్రంథం సనాతన సాహితి ద్వారా మరో 2సార్లు పునః ముద్రించబడి ఇప్పటికే 3 వేల కాపీలు పాఠకుల దరి చేరాయి. వీరి వచన కవితా సంపుటి ప్రభాత ప్రస్థానం కూడా సాహితీ వేత్తల ప్రశంసలందుకుంది. వీరి కొన్ని రచనలను తెలుగు అకాడమి, జాషువా పరిశోధనా కేంద్రం ఎంపిక చేసి వారు ప్రచురించిన సంకలనాలలో ప్రచురించింది. ప్రకృతితో స్నేహం చేద్దాం అంటూ పర్యావరణంపై రాసిన వ్యాసం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ సంస్థ ప్రచురించిన వ్యాస సంకలనంలో చోటుచేసుకుంది. వీరు ఆంధ్రరత్నం, సాహిత్య రత్న, సాహితీమిత్ర, వాసవీమిత్ర, సేవారత్న వంటి బిరుదులతో పాటు వివిధ సంస్థలచే పురస్కారాలను, సన్మానాలను పొందారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్రసమర్పణలు చేశారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, తానా వంటిసంస్థలు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులలో సైతం వీరు పత్రసమర్పణలు చేశారు. కర్నాటక తెలుగు రచయితల సంఘం, సి.పి.బ్రౌన్ సేవాసమితి పురస్కారాలు ,జాషువా పురస్కారం, సి.నారె పురస్కారం, తెలంగాణా ఉత్తమ సాహితీవేత్త పురస్కారం వీరిని వరించాయి. 100కు పైగా సంస్థలతో సత్కారాలనందుకున్నారు. వీరి రచనలయిన బాపూజీ, నేటిభారతం, దీర్ఘకవితా సాహితీవేత్తల మన్ననలందుకున్నాయి. నేటి భారతం కవితా సంపుటికి పడాల రామారావు స్మారక జాతీయ పురస్కారం లభించింది. ఈ మధ్యకాలంలో సాహితీలోకంలో ప్రవేశించిన లఘుకవితా ప్రక్రియ వ్యంజకాలు. ప్రభాకారాచార్యులు కూడా ఈ వ్యంజకాలు ప్రక్రియ ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించడమే కాకుండా సాహితీవేత్తల మన్ననలను అందుకుంటున్నారు. వీరు వ్రాసిన నిజానికి...! అను వ్యంజకాల సంపుటికి గిడుగు రామమూర్తి పురస్కారం లభించింది. తాను వ్యంజకాలు వ్రాయడమే కాకుండా అనేక మంది కవులు రాసిన వ్యంజకాల్ని పరిశీలిస్తూ ˇవ్యంజకాల్లు పై పరిశోధనా వ్యాసాలు కూడా వ్రాసారు. ˇఅద్దం తిరిగిన ఆదర్శాలు ˛ పేరుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారి ఆర్థిక సహకారంతో ముద్రించిన పరిశోధనా గ్రంథం వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం పొందింది. ఇంతవరకు ఏ లఘు కవితా ప్రక్రియపైనా ఒకే రచయిత రాసిన ఇన్ని పరిశోధనా వ్యాసాలు ప్రచురించబడలేదు. నార్త్ అమెరికా తెలుగు సొసైటీ, తెలంగాణా అమెరికా తెలుగుసంఘం వారు ముద్రించిన సావనీర్ లలో ప్రభాకరాచార్యులు రచనలు చోటుచేసుకన్నాయి. భానూదయ సాహిత్య సంస్థకు అధ్యక్షులుగా ఉంటూ బాలసాహిత్యాన్ని ప్రోది చేసేందుకు స్వచ్ఛతెవజయతే, మరకామంచిదే, సృజనకిరణం వంటి సంకలనాలను విద్యార్థుల కవిత్వంతో ముద్రించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల సృజనాత్మక పోటీలు నిర్వహిస్తూ వారిలో తెలుగు భాష అభివృద్ధిని పెంపొందిస్తున్నారు.

# త్రిశంకు స్వర్గంలో రైతులు

**-అందని ద్రాక్షగా రైతు భరోసా**

**-అయోమయం, గందరగోళంగా మారిన వైనం**

**-మూడు ఎకరాల లోపు వారికి -పూర్తిస్థాయిలో జమకాని నగదు**

**-నాలుగు ఎకారల ఊసెత్తని ప్రభుత్వం**



దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంక్రింద ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రైతుభరోసా పథకం అయోమయం, గందరగోళంగా మారింది. ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం కోసం ప్రతీ ఎకరాకు రూ.6వేలు అందజేస్తామని చెప్పింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా ప్రభుత్వం పెట్టుబడి సాయంపై విధి విధానాల రూపకల్పన కోసం అనేక చర్చలు, గ్రామ సభల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ తదితర కార్యక్రమాలు జరిపి చివరికి జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా మార్గదర్శకాలను విడుదల చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో యాసంగి సీజన్‌కు గాను నగదు జమ చేసింది. రైతు భరోసా డబ్బులు అనేవి రైతుకు ఉన్న ఎకరాల ఆధారంగా, పండించే భూములకు మాత్రమే మొదటి విడతలో ఒక ఎకరం, ఎకరంన్నర, రెండు ఎకరాలు, మూడు ఎకరాల వరకూ ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినప్పటికి ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం కొనసాగుతుండటం, కొందరికి రెండు ఎకరాలు ఉన్నప్పటికి ఒక ఎకరానికి మాత్రమే డబ్బులు జమ కావడం మరో ఎకరానికి జమ కాకపోవడంపై రైతులు తీవ్ర అసహనంలో ఉన్నారు. మూడు ఎకరాల తరువాత నాలుగు ఎకరాల వారికి రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ కావల్సి ఉంది కాని మూడు ఎకరాల వారికి జమ కాబడి వారం రోజులు గడుస్తున్నా 4 ఎకరాల రైతులకు భరోసా అందించే విషయమై ప్రభుత్వం ఊసెత్తడం లేదు. ప్రభుత్వం యాసంగి రైతుభరోసా పంపిణీ ప్రారంభించి దాదాపు 24రోజులు గడుస్తున్నా ఇప్పట వరకూ మూడు ఎకరాల వరకు మాత్రమే ఇచ్చుకుంటూ వచ్చింది. అందులోనే చాలా మంది రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు జమ కాలేదు. గత ప్రభుత్వ హయాంలో ఒకేసారి రైతుల ఖాతాల్లో రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందేదని కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విధి విధానాలు, మార్గదర్శకాల పేరుతో రైతుల ఖాతాల్లో డబ్బుల జమ విషయంలో రైతులను ముప్పుతిప్పలు పెడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మూడు ఎకరాల వరకూ గల రైతులకు జమచేసినట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయిలో పరిస్తితులు మాత్రం వేరేలా ఉన్నాయి. పది గుంటలు, ఎకరం, రెండెకరాలు గల రైతులకు కూడా తమకు ఇంకా అందలేదని చెబుతున్నారు. ఆయా రైతులు అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. అంతే కాకుండా కొన్ని సర్వేనెంబర్‌లకు సంబంధించి ప్రభుత్వం బ్లాక్‌లో ఉంచిందని తెలుస్తున్న క్రమంలో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీంతో రైతుభరోసా కాస్త కోతల భరోసాగా మారిందని రైతులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మూడు ఎకరాల వరకూ రైతుభరోసా సొమ్ములను రైతుల ఖాతాల్లో జమచేసినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అసలు ఏ పద్దతి ప్రకారం పథకం అమలు చేస్తున్నారో అంతుబట్టని పరిస్థితి నెలకొంది. నేటికి ఎకరం ఉన్న రైతులకు కూడా పూర్తిగా నగదు జమ కాక పోవడంపై ప్రభుత్వ తీరును రైతన్నలు ఆరిపోసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుభరోసాను రైతులకు పూర్తిస్థాయిలో అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.




## ఆపార్ ప్రక్రియ వేగవంతం చేయండి

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపార్ ఐడి జనరేషన్ ప్రక్రియ విషయంలో మన జిల్లా వెనుకబడి ఉందన్నారు. ఆధార్‌తో అనుసంధానం కాని, విద్యార్థుల వివరాలను జిల్లాకు మండల కార్యాలయం ద్వారా పంపించాలని అన్నారు. ప్రతీ విద్యార్థి ఆపర్ ఐడి జనరేట్ అయ్యే విధంగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ నాగరాజ శేఖర్, సిఎంఓ సైదులు, ఎంఇఓ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## రెండోవ రోజు ఉత్కంఠంగా సాగిన క్రీడా పోటీలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

స్థానిక ప్రొఫెసర జయశంకర్ వ్యవసాయ కళాశాలలో బోధనా సిబ్బందికి జరుగుతున్న క్రీడా పోటీలు 2వ రోజు గురువారం ఉత్కంఠంగా సాగాయి. పురుషుల వాలీబాల్ పోటీల్లో తెలంగాణ నార్తజోన్–సెంట్రల్ జోన్‌ల మధ్య పోటీ జరగ్గా సెంట్రల్ జోన్ విజయం సాధించింది. బాల్ బాట్మింటన్‌లో సెంట్రల్ జోన్, రాజేంద్రనగర్ జోన్, షటిల్ బాట్మింటన్‌లో సౌత్‌జోన్, రాజేంద్రనగర్ టీమ్‌లు, క్రికెట్‌లో సెంట్రల్ తెలంగాణ జోన్ జట్టు, టెన్నీస్‌లో నార్తజోన్ టీమ్, చెస్‌లో రాజేంద్రనగర్ జోన్, సెంట్రల్ జోన్ టీమ్‌లు గెలుపొందాయి. అదే విధంగా మహిళ విభాగంలో చెస్‌లో రాజేంద్రనగర్ జోన్, క్యారమ్స్‌లో నార్తజోన్, టెన్నికాయిట్‌లో రాజేంద్రనగర్ జోన్, టేబుల్ టెన్నీస్‌లో సెంట్రల్‌జోన్ టీమ్‌లు విజయం సాధించాయి.



## ఎంపిడిఓకు ఆర్యవైశ్య సంఘం వినతి

దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

దమ్మపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓను గురువారం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. స్మశాన వాటికలో ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయడం కోసం దానికి ఒక షెల్టర్ నిర్మించి భద్రపరచడానికి స్థలాన్ని ఇవ్వాలని ఆర్యవైశ్యులు ఎంపిడిఓను కోరారు. కాగా ఎంపిడిఓ సానుకూలంగా స ్పందించారు. వారు సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపిడిఓ, పంచాయతీ సెక్రటరీని కూడా పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం

**పెండింగ్ లో ఉన్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు**

**. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్**

*కారేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*

సింగరేణి మండలం తొసేబుడు గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారిరైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని పెండింగులో ఉన్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. సింగరేణి మండల తవిసబోడు గ్రామంలో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ గ్రామసభ నిర్వహించారు. అటవీ భూముల ఆక్రమణలకు సంబంధించి వివాదాలు, ఆందోళనలు, వ్యవసాయ క్షేత్రాలకు, మార్కెట్ కు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ఆవశ్యకత, ఆహారం, నీటి కోసం వ్యవసాయ భూముల వైపు వస్తున్న వన్య ప్రాణులకు సంబంధించిన సమస్యలు, కోతుల బెడదపై రైతులు సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, అడవుల్లో మంటలు చెలరేగడం, అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు తగ్గిపోవడంతో కోతులు వ్యవసాయ భూమి వైపు వస్తున్నాయని, 





రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సరిహద్దు వివాదాలను, రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖల సమావేశంతో చర్చలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కందకం తవ్వి అటవీ, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములకు స్పష్టంగా సరిహద్దు ఏర్పాటు చేస్తామని, వన్య ప్రాణులను అడవికి పరిమితం చేసేందుకు పండ్ల చెట్లను, గడ్డిజాతులను నాటడం జరుగుతుందని, ట్రెంచ్ ఎస్ఎంసి కొలతగా కూడా పని చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ క్రింద పి.టి, ఫార్మ్ పాండ్ నిర్మాణానికి ప్రతిపాదించాలని, అటవీ మంటలను ఆపడానికి సమాచార నెట్వర్క్ నిర్మిస్తున్నామని, దీనికి రైతులు సహకరించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. టి.జి.ఎఫ్.డి.సి. నిధుల క్రింద మొబైల్ హాస్పిటల్ ప్రతిపాదిస్తున్నామని ఆయన తెలిపారు. అడవిలో మైదాన ప్రాంతంలో మంకీ కోర్ట్ ప్లాంటేషన్ చేస్తామని, రైతులకు సౌర శక్తితో నడిచే బోర్ వెల్లను అందించడానికి ఐటిడిఏ మద్దతు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవడానికి, అటవీ అధికారులపై స్థానిక సమాజం నమ్మకం పెంచుకోవడానికి వీలు కల్పించిందని, రైతుల జీవనోపాధికి భరోసా నిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి రైతులు తమ సహకారం అందించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీవో మంజుల, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ బోర్డు పీకివేత పై అధికారుల ఆగ్రహం

**స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు....**

*కారేపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*

బీసీ హాస్టల్ కు కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలు చేపట్టిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో, మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని, దీంతోపాటు బీసీ వెల్ఫేర్ కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేశామని ఖమ్మం అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.ఈదయ్య తెలిపారు. గురువారం సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో బీసీ హాస్టల్ స్థలాన్ని జిల్లా అధికారులు పరిశీలించారు. పీకి వేసిన హాస్టల్ బోర్డును స్వయంగా అధికారులు గోతి తీసి కాంక్రీట్తో యధా స్థానంలో పాతారు. అనంతరం ఈదయ్య మాట్లాడుతూ.. సింగరేణి మండలంలోని కారేపల్లి గ్రామంలో ప్రభుత్వం బీసీ బాలుర హాస్టల్ కొరకు గత రెండు సంవత్సరాల క్రితం ఎమ్మార్వో ఆర్డీవో ఎంక్వైరీ చేసి ఇట్టి స్థలాన్ని బీసీ హాస్టల్కు కేటాయించారన్నారు. దాని పూర్తి డాక్యుమెంటేషన్ పూర్తికాగానే గవర్నమెంట్ కు 



అప్పీలు చేయడంతో దాంట్లో మూడు కోట్ల రూపాయలతో బిల్డింగ్ కట్టడానికి అమౌంట్ శాంక్షన్ అయ్యాయన్నారు. తదుపరి వర్క్ ఆర్డర్ కొరకు వేచి చూస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ హాస్టల్ స్థలంలో మండల తాసిల్దార్ అనుమతి లేకుండా కట్టడాలు నిర్మించి, మాది అనుకునే స్థలంలోని(బిసి హాస్టల్) బోర్డుని పీకి వేయడం, అట్టి స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. హాస్టల్ బోర్డును పీకివేయడంతోపాటు, అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని అన్నారు. దీనికి సంబంధించిన విషయమై మండల తాసిల్దార్ తో పాటుగా, స్థానిక పోలీస్ స్టేషన్లో అధికారులు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించిన సమగ్ర విషయాన్ని పై అధికారులైన బీసీ కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. బీసీ హాస్టల్ స్థలానికి సంబంధించిన హద్దుల చుట్టూ ఈనెల 27వ తారీఖున ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ మండలంలో పేద విద్యార్థులైన అందరికీ ఉపయోగపడే విధంగా హాస్టల్లు నిర్మించి వారి భావితరాలకు ఉపయోగపడాలనే గ్రామస్తుల సంకల్పం గొప్పదని అన్నారు. దీనికి తోడు తమ ప్రభుత్వ భూమిని ఆక్రమణలకు గురికాకుండా కంటికి రెప్పలా కాపాడుతున్న గ్రామస్తుల సహకారం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ డి నరసయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వేణు, జూనియర్ అసిస్టెంట్ డి భాస్కర్ తో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వసతులు లేక ఏకలవ్యలలో అవస్థలు

**విద్యాలయంకు నాసిరకం వస్తువుల సరఫరా**

*కారేపల్లి : ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*

గిరి పుత్రులను అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ స్కూల్ లో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. గురువారం కారేపల్లి మండలం రేలకాయలపల్లి లో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ స్కూల్ను గిరిజన సంఘం నాయకులు సందర్శించారు. విద్యార్థుల మెనూ, విద్యార్థులకు ఇచ్చిన క్రీడాసామాగ్రి, దుస్తులు, బెడ్లను వారు పరిశీలించారు. తరగతిగదులు, వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యాలయంను 15 ఎకరాలలో ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 9 ఎకరాలలో నిర్మించారన్నారు. ఏకలవ్య లక్ష్యం ఆట లు, చదువు అని దానికి తగిన ఆట స్థలం లేక ఉద్దేశం నిరుపయోగంగా మారిందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యలో వైద్య సేవలు దరిదాపుల్లో అందుబాటులో లేవన్నారు. ఏకలవ్య స్కూల్ కేంద్రంగా వైద్యుని, అంబ్యులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏడాదికి రెండు జతలు దుస్తులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి ఇవ్వలేదని, ఇచ్చిన షూస్ నాసిరకంగా ఉన్నాయని తమ పరిశీలనలో తేలిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకూ నాసిరకం వస్తువులు సరఫరా జరుగుతుందని, ఆహార పదార్థాల సరఫరా లో నాణ్యత లేదన్నారు. విద్యార్థులు ఉండే గదులలో ఫ్యాన్లు, క్లెట్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఏకలవ్య స్కూల్ పరిశీలనలో వచ్చిన అంశాలను ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరావు తో గిరిజన సంఘ నాయకులు చర్చించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కఋషి చేయాలని కోరారు. ఏకలవ్య మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్, ఐతరఉన్నతాధికారులు సందర్శించి ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అజ్మీర శోభన్నాయక్, నాయకులు ధారావత్ వినోద్నాయక్, రణదేవ్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## క్షణికావేశంలో భార్యను చంపిన భర్త

*కారేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*



భార్యాభర్తల మధ్య నెలకొన్న స్వల్ప వివాదంలో ఆగ్రహానికి గురైన భర్త క్షణికావేశంలో భార్యను పొత్తికడుపున బలంగా మోదగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం జైత్రం తండా గ్రామం శివారులో గురువారం చోటు చేసుకుంది దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు జైత్రం తండా శివారులోని మిర్చి వేరడానికి కొద్ది రోజుల క్రితం వచ్చారు భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణ తో పింకీ మురవి(38. ) అక్కడికక్కడే మృతి చెందింది. అయితే వలస కూలీలైన భార్యాభర్తలు కమలేష్ మురవి పింకీ మురవి లు ఉదయం వంట చేస్తున్న క్రమంలో భార్యాభర్తల మధ్య వివాదం మొదలైంది. ఈ ఘటనలో భార్యను పొత్తికడుపు పై బలంగా కొట్టడంతో తీవ్ర గాయం కావడం తో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి నిందితుడు కమలేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు

## విద్యార్థులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



*చిట్యాల, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :*

విద్యార్థులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ రాజు అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాచారచన, పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందికొండ రాజు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ యనమల రాంబాబు విశ్వవిద్యాలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పార్ట్ టైంఅధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఫుల్వర్క్ లోడ్తో పనిచేస్తున్న అర్హతగల పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని, పీరియడ్ రెమ్యూనరేషన్ని వెయ్యి రూపాయలకు పెంచాలని, పార్ట్ టైం అధ్యాపకులకి కూడా పరిపాలనా పదవులలో అవకాశం కల్పించాలనే మూడు ప్రధాన డిమాండ్లను వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ల దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని తెలియజేశారు. ఈ మూడు ప్రధాన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పార్ట్ టైం అధ్యాపకులని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అవకాశం కల్పించే విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీలో పెట్టి నిర్ణయం తీసుకుంటామని పీరియడ్ రెమ్యూనరేషన్ ని పెంచే విషయాన్ని ఉన్నత విద్యా మండలి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెంచే ప్రయత్నం చేస్తామన్నారు.

## మాతృభాష మృత భాష కారాదు

## విశ్వశాంతి లో మాతృభాషా దినోత్సవం

సత్తుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఒక భాషను చదవటం ,రాయటం, మాట్లాడటం మరచిపోతే కాలక్రమేణా అది మృత భాషగా మారుతుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీ య మాతృభాషా దినోత్సవం( ఫిబ్రవరి 21) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయం లో గత రెండు రోజులుగా విద్యార్థులకు మాతృభాష పట్ల అవగాహన కొరకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. 100 వేమన పద్యాలను చూడకుండా అనర్గళంగా అప్పగించిన 25 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ బెంగాల్లో మాతృభాష అమలు కోసం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన బెంగాలీ విద్యార్థుల త్యాగాలకు నివాళిగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ మాతృభాష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్కో పిలుపు మేరకు 1999 నుంచి ప్రపంచవ్యాప్తంగా 188 దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు నాగేశ్వరావు తెలిపారు. ప్రపంచంలో సుమారు 7000 భాషలు ఉండగా వాటిలో 2400 భాషలు అంతరించిపోవడం జరిగిందన్నారు. మాతృభాష చదవటం ,రాయటం, మాట్లాడటం తగ్గడం వలనే ఈ దుస్థితి కలిగినట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాల దృశ్య ఆంగ్లము తదితర పర భాషలు నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాషను మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శైలజ, రమణమూర్తి, మణి , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ ప్యూరిఫాయర్ అందజేత

దంతాలపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రామానుజపురం గ్రామంలో ఉన్నటువంటి ఎంపీపీఎస్ పాఠశాల నందు గల విద్యార్థుల కోసం, వారియొక్క మంచినీటి సమస్యను తీర్చడానికి ముందుకు వచ్చిన గ్రామ ఎక్స్ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఒల్లాద్రి రమేష్ రెడ్డివాటర్ ప్యూరిఫాయర్ 12000 విలువ గలది దాతగా ఇప్పించడం జరిగింది. అలాగే పాత మోటర్ ని 3000 పెట్టి బాగుచేపియడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులందరు, అంగవాడి సిబంది, గ్రామ కార్యదర్శి అలాగే గ్రామ పెద్దలు తోట శ్రీను, యాకన్నా, రామూర్తి, నాగేష్, వెంకటనర్సు, పుల్లన్న, నాగయ్య, అర్జున్, ప్రదీప్ రెడ్డి, ఎల్లన్న, మనోజ్, శ్రవణ్, రమేష్, సోమన్న, మధు, లింగన్న, భద్రయ్య, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## తలనీలాల మాయంపై అధికారులు స్పందించి దర్గా అభివృద్ధికి కృషి చేయాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ సయ్యద్ యాకుబ్ షావాలి బాబా దర్గాలో తలనీలాలు మాయం చేశారనే చర్చ తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఎవరి నోటా విన్న తలనీలాలు మాయం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాదాసి యాకుబ్ అన్నారం దర్గాలో మాట్లాడుతూ అందరూ తలనీలాలు మాయం చేశారని అంటున్నారు. ఇంతకీ తలనీలాలు మాయం చేసింది ఎవరు? వారి పేర్లు ఇంతవరకు అధికారులు ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. తలనీలాలు మాయం చేసిన విషయంలో ఎంతటి ఘనులు ఉన్న వారిని వదిలిపెట్టేది లేదన్నారు. లక్షల రూపాయలు దండుకున్నారు, లక్షణంగా విధులు నిర్వహిస్తున్నారు. వర్ఫ్ బోర్డ్ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవ్వరికి తెలియకుండా అధికారులకు తెలియకుండా లక్షల్లో కుంభకోణం చేశారని, దర్గాలో విధులు నిర్వహిస్తూ కొంతమందితో చేతులు కలిపి లక్షల రూపాయలు దండుకున్నారు. వారిని వర్ఫ్ బోర్డు గుర్తించి వెంటనే విధుల నుంచి తొలగించి అక్రమార్కులు దండుకున్న లక్షల రూపాయలను జమ చేయాల్సిన అవసరం ఎంతైనా అధికారులపై ఉందని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోదేటి దయాకర్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి వారిని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దర్గా దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అక్రమార్కులు దోచుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి భక్తుల సదుపాయాల కోసం మరుగుదొడ్లను, దర్గా అభివృద్ధి కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.

## పేరువంచలో కల్తీ అవుతున్న మంచినీరు

## పట్టించుకోని పంచాయితీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి





కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పేరువంచలో పాఠశాల ఆవరణలో ఉన్న మంచినీటి ట్యాంక్ వద్ద గేట్ వాల్ ఛాంబర్లో మంచినీరు లీకై కల్తీ అయి కంటి కనిపిస్తున్నా కూడా నిర్లక్ష్యంతో పంచాయతీ సిబ్బంది, అధికారులు అవే నీటిని ప్రజలకు సరఫరా చేయడంతో ప్రజల ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కల్తీ నీటిని సరఫరా చేయడంలో ప్రజలు అనేక విధాలుగా ఆరోపణలు, విమర్శలు చేస్తూ ఎన్నిసార్లు చెప్పినా పంచాయితీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి పట్టించుకోవడం లేదని గ్రామపంచాయితీ ప్రజలు తెలుపుతున్నారు. గేట్ వాల్ ఛాంబర్పై మూత లేకపోవడం వలన కోతులు, కుక్కలు జలకాలాడుతూ అవే నీటిని తాగుతూ కల్తీ నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. మరమ్మత్తులు చేసి మంచినీటిని అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దేవాలయాల నిర్మాణాలకు స్థలం కోసం దాతల విరాళాలు



కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మారెమ్మ దేవాలయాలకు చిక్కుల అనసూయ, భర్త లేటు చిక్కుల అప్పయ్య కుమారులు చిక్కుల వెంకట రామారావు, చిక్కుల రమేష్, చిక్కుల మురళీకృష్ణ, గంధం స్వరాజ్య లక్ష్మి, లక్ష్మీపురం గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆలయ నిర్మాణం కోసం రెండు కుంటల స్థలం కొనుగోలు చేసేందుకు బుధవారం రూ. 2,15,116/-లను విరాళంగా ఇచ్చారు. స్థలం కొనుటకు సహకరించిన పసుమర్తి చందర్రావుకి శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గోర్ సేన తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుగులోతు లక్ష్మీ భర్త సుక్యలు గ్రామ ప్రజల సమక్షంలో ఒక కుంట స్థలం ఆలయ నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ముఖ్య అతిధిగా హాజరై దాతలను అభినందించారు.

## కేయూ జాతీయ సెమినార్కు కీలకోపన్యాసాకులుగా ఆచార్య హరగోపాల్



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు మరియు సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ని ఆహ్వానించినట్లు, తప్పకుండా హాజరవుతానని హరగోపాలక్ష తెలియచేసినట్లు డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ప్రాథమిక విద్యే విద్యార్థులకు పునాది... !ఎం.ఈ.ఓ



. సత్తుపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది అని వారిలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి వారి సృజనాత్మకతకు పదును పెడుతూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యాధికారి నక్కా రాజేశ్వరావు కోరారు. గురువారం సత్తుపల్లి పాత సెంటర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల్లోని సామర్థ్యాలను మెరుగు పరచడం ద్వారా వారి మేధా శక్తిని పెంపొందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఈ ప్రతిభా పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తామని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులందరూ తమ పిల్లలని ఈ పోటీలకు సంసిద్ధులను చేస్తూ కొత్తగా చేరబోతున్న ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహణకు, బహుమతులకు 10 వేల రూపాయలు అందజేసిన సిద్దారం పాఠశాల హెచ్.ఎం బాలయ్య ను సన్మానించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఛైర్పర్సన్ శైలకుమారి, యాకూబ్, జయరాజు, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం



పెనుబల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

సోనియాగాంధి కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరానికి సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అధికార పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ నాయకులుగా తయారవాల్సిన వాళ్ళను ప్రోత్సహిస్తూ సత్తుపల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చుకుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు.

## ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం. ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** 202425 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 23న స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతలపాటి వాణి తెలిపారు. 520 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగు తుందని తెలిపారు. గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తా మన్నారు. బాల్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్ , పరీక్ష , ప్యా డు, తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఓఎం ఆర్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ లెక్చరర్ల ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్స్ లో భాగంగా లెక్చరర్లు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ముందస్తు ప్రచారానికి తెర లేపారు. విద్యార్థుల సంఖ్య తగ్గు తుండడంతో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ క్రమం లోనే ప్రభుత్వము, విద్యాశాఖ ఉన్నతాధికారులు కళాశాలలను కాపాడు కోవాలని ఉద్దేశంతో కళాశాలలను బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ముందస్తు ప్రచారానికి లెక్చరర్లు శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అంతా రెగ్యులర్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కళాశాలలో స్ట్రెంత్ లేకపోతే ఫలితం ఉండదని దూర దృష్టితో అధికారులు ముందస్తు ప్రచార నిర్ణయం తీసుకున్నారు. కరపత్రాల ప్రచారం చేపట్టారు. కరపత్రాల్లో కళాశాలలో అమలు చేస్తున్న కోర్సులు గత విద్యా సంవత్సరం సాధించిన ఫలితాలు సౌకర్యాలు విద్యా బోధన చేసే లెక్చరర్ల వివరాలను కరపత్రాల్లో ప్రచురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల లెక్చరల ప్రచారం కొనసాగు తుంది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్ చేర్పించే పనిలో ఇప్పటి నుంచే నిమగ్నమయ్యారు.

## మహా ధర్నాకు తరలివెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులు

**మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా కు మునగాల మండలం కొక్కిరేణి గ్రామం నుంచి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదిహేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్టిసిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన బాలయ్య, పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, దరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు ఆరోగ్యానికి కావడంతో వైద్య సేవలకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున వెంకటేశ్వర్లు కు రూ 5 వేల రూపాయల కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. సమాజ సేవలో భాగస్వాములు కావడంతో పాటు కుటుంబార్థిక స్థితిగతులు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా మానుకోకసోతే

### ఇక పిడియాక్టు కేసులే : తహశీల్దార్

### అక్రమ ఇసుకాసూరుల బైండోవర్లు

*నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరువాగు పరివాహక వివిధ గ్రామాల పరిసరాల నుండి అక్రమ ఇసుక రవాణా చేసె ఇసుకాసూరులు ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా చేయడం మానుకోకసోతే కఠినమైన పిడియాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ....మండలంలో వివిధ గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తు,కేసులైన వారిని గుర్తించి గత రెండు రోజులుగా తహశీల్దార్ ముందు బైండోవర్ కార్యక్రమాలు చేపడుతున్నామని,మిగితా వారిని కూడ పలిపించి బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టం ముందు ముద్దాయిలుగా నిలపడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## విద్యుత్‌షాక్ కేసులో 8మందిపై కేసు నమోదు : ఎస్సై

*నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మండలంలోని మేచరాజుపల్లి శివారు పడమటిగడ్డ తండాకు చెందిన కొందరు వ్యక్తులు విద్యుత్ షాక్‌తో చాపలు పట్టడం కోసం చేసిన ప్రయత్నంలో ఓవ్యక్తి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందగా,8మందిపై కేసు నమోదైనట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.గురువారం విలేకులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మేచరాజుపల్లి శివారు ఆకేరువాగు లో అక్రమంగా విద్యుత్‌లో చేపలు పద్తుండగా జాటోతు రెడ్యా (27) విద్యుత్ షాక్ గురై అపస్మారక స్థితిలోకి పోయిన వెంటనే తొర్రూరు అస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందినట్లుగా మృతుని బార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పడమటిగడ్డ తండాకు చెందిన దారంసోత్ రెడ్యా,దారంసోత్ బీకు.గుగులోతు రాజు,గుగులోతు సోములు,గుగులోతు మోహాన్,బాదావత్ తిరుమలేష్,జాటోతు నర్సింహా,జాటోతు వాసు 8మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హడలెత్తిస్తున్న దోమల బెడద

### పొంచి ఉన్న విషజ్వరాలు

### ఇబ్బందులు పడ్తున్న ప్రజలు

*నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కోతులు బెడద,దోమలు మోతతో హడావుడి చేస్తూ, హడలెత్తిస్తున్నా యని, ఈలాగే కొనసాగితే విషజ్వరాల బారిన పడటం ఖాయమని ప్రజలు అందోళన చెందుతున్నారు. సాయిత్రం సమయంలో భస్టాండ్ ఏరియాలో వివిధ పనులకోసం షాపుల వద్దకు వచ్చిన ప్రజలు,టీ స్టాల్ల వద్ద కాసేవిస్తు ముచ్చాడిద్దామనే విశ్రాంతి సమయాన్ని కాస్త దోమలతో మోత,అవి కుడితే వచ్చే డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడాల్సివస్తుందని షాపుల వద్దకు వినియోగదారులు రావాలంటే ఇబ్బందులు పడ్తున్నారని నిర్వాహాకులు వాపోతున్నారు.సర్పంచ్‌లు ఉంటే వారికి చెప్పె వారమని,సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రజలను ఇబ్బందులు పెడ్తున్న కోతుల,దోమలను నివారించే పరిస్థితిని ఎవ్వరికి చెప్పాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు.గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ అధికారి ప్రత్యేక చొరవచూపి కోతుల బెడద తీర్చకపోయినా..! దోమల బాదనుండి ప్రజలను విముక్తులను చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బడి పిల్లలకు ఉచితంగా కంటి పరీక్షలు



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

దృష్టి లోపం ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళజోళ్ళను, మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆర్‌బిఎస్‌కే డాక్టర్ రెహనా సుల్తానా వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని పభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వివిద ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బాల స్వస్థ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్నట్లు డాక్టర్ రెహనా సుల్తానా చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ అమూల్య, ఏఎన్ఎంలు సుజాత, సరిత, ఫార్మసిస్ట రమేష్, వెంకటేష , రామేష్ తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ గా ఉద్యోగన్నతి

### బచ్చలకూర వెంకటేశ్వర్లకు అభినందనలు తెలిపిన సిబ్బంది

*కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):*



కూసుమంచి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బచ్చల కూర వెంకటేశ్వర్లు కు ఏ ఎస్ ఐ గా ఉద్యోగున్నతి పొందారు. ఈ మేరకు గురువారం సిపి సునీల్ దత్ ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఒక్కో మెట్టు అధిరోహిస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించినట్లు ఏఎస్ఐ బచ్చలకూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చలకూర వెంకటేశ్వర్లు కూసుమంచి ఎస్సై నాగరాజు, మిగతా సిబ్బంది అభినందించారు.

## డిజిటల్ పంట నమోదు వేగవంతం చేయాలి : ఏడిఏ

*కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండలంలో చేపడుతున్న డిజిటల్ పంట నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఏడిఏ సరిత సూచించారు. గురువారం మండలంలోని జీలచెరువు గ్రామంలో ఏఈఓ ఆధ్వర్యంలో చేపడుతున్న డిజిటల్ పంట సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ పంట నమోదు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆమె గ్రామంలోని రైతులకు పామాయిల్ పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగు వల్ల రైతుకు అధిక లాభాలు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం అన్ని విధాల సబ్సిడీ అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలి

**- విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి**

*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభని చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి అన్నారు, జూలూరుపాడు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్‌ను ఏసిపి విష్ణుమూర్తి , సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి విష్ణుమూర్తి , మాట్లాడుతూ... దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారత దేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమైద్వేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,మండల వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆరబోయిన కృష్ణ ప్రసాద్, హై స్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనరసయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రాంశెట్టి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి చాంద్ పాషా, పసుపులేటి పవన్, నాయకులు సందీప్, చింటు, సతీష్, గణేష్ రవి, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాతపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా పుష్పార్చన చేశారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 26వ తేదీన ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



### అవగాహన రాహిత్యంతో జనక్ ప్రసాద్

# అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**- లక్ష్మారెడ్డిపై నిరాధార ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలి**

**- ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

ఐఎన్‌టీయూసీ నాయకుడు జనక్‌ప్రసాద్ అవగాహన రాహిత్యంతో అసత్య ఆరోపనలు చేయడం మానుకోవాలని, ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బీఎంఎస్ నాయకుడు లక్ష్మారెడ్డిపై నిరాధార ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. సీఎం పీఎఫ్ నిధులలో రూ. 727 కోట్లను డిహెచ్‌ఎఫ్‌ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని మాత్రమే మేము కోరుతున్నాము. మొత్తం రూ. 1390 కోట్లను సీఎం పీఎఫ్ డిహెచ్‌ఎఫ్‌ఎల్‌లో పెట్టుబడి పెట్టగా, ఆ సంస్థ దివాలా తీసుకోవడంతో రూ. 727 కోట్లు సీఎం పీఎఫ్ ఖాతాకు తిరిగి రాలేదు. ఈ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరిపి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి, ఆ నిధులను సీఎం పీఎఫ్‌కు తిరిగి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని మాత్రమే కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. అయితే, డిహెచ్‌ఎఫ్‌ఎల్ సంస్థ యాజమాన్యం, బినామీల గురించి ఎక్కడా ఆరోపించలేదని జనక్ ప్రసాద్ ఇది గమనించాలని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యంగా మాట్లాడటం ఆయనకు తగదని బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి సీఎంపీఎఫ్ బోర్డు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆ సంస్థలో జరుగుతున్న అనేక అవకతవకలను వెలికితీసి, ప్రత్యేకంగా డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు సంబంధించిన రూ. 727 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టారు. అంతేకాదు దశాబ్దాలుగా కాంగ్రెస్ హయాం లో బొగ్గు గని కార్మికులకు



కనీస పెన్షన్ గ్యారంటీ అంటూ లేకుండా పోయింది. లక్ష్మారెడ్డి కృషి చేసి గత సంవత్సరం వేయి రూపాయలు తగ్గకుండా కనీస పెన్షన్‌ను సాధించారు. ఈ విషయాన్ని జనక్ ప్రసాద్ గమనించాలని, అలాగే, సీఎం పీఎఫ్ పెన్షన్ నిధి దీర్ఘకాల సస్టైనబిలిటీ కోసం లక్ష్మారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న, నిస్వార్థంగా సేవచేస్తున్న లక్ష్మారెడ్డి గురించి మాట్లాడే ముందు నిజాలు తెలుసుకోవడం జనక్ ప్రసాద్ బాధ్యత అన్నారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి ఇంతవరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కార్మికుల కోసం ఏం చేశారు? 35,000 కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి వసూలు చేయించడంలో ఈ వైఫల్యం ఐఎన్‌టీయూసీ ది అని, ముందుగా రాష్ట్ర ప్రభుత్వ కబంధహస్తాల నుండి సింగరేణిని కాపాడే పని చేయాలని జనక్ ప్రసాద్ హితవు పలుకుతున్నాము.

## కూరపాటి... అభివృద్ధి పనుల్లో ఘనాపాటి...

**- వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు**

**- మాజీ కౌన్సిలర్ దంపతులను సన్మానించిన వార్డు పెద్దలు**

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా... ఓటు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరికీ అవసరాలు తీరుస్తూ ప్రతీ ఒక్క సమయంలో అందరితో ప్రేమతో మాట్లాడుతూ వార్డు అబివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేయడం కేవలం కూరపాటి కుటుంబానికే సాధ్యమని, కూరపాటి... అభివృద్ధి పనులు చేయడంతో లేరు ఏవరు సాటి అంటూ పలువురు వార్డు పెద్దలు, ప్రముఖులు కొనియాడారు. 12వ వార్డు మాజీ కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మీ, సుధాకర్‌రాజు దంపతులను ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కూరపాటి విజయలక్ష్మీ పదవీ కాలం ముగిసిన సందర్భంగా సన్మానించి ఆమె వార్డు అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. ఎస్సీబీ నగర్‌లో ఎన్నో ఏళ్లుగా ఉన్న మురుగునీరు నిల్వ సమస్య, వర్షాకాలంలో చాలా వరకు మునిగిపోయేదని, కానీ ఆమె పదవీ కాలంలో ఆ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారన్నారు. వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇక్కట్లను తొలగించారని అన్నారు. పదవికి వన్నె తేవడం సాధరణమైన విషయం కాదన్నారు. పదవిలో ఉన్నా మని తనకోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకులు అరుదు ్గా ఉంటారని, అలాంటి వారిలో కూరపాటి కుటుంబం ఒకరని అన్నారు.

## యువత చేతుల్లోనే దేశ భవిత

## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**సిరి చైతన్య కళాశాల యూత్ వెల్నెస్ డే వేడుకల్లో డాక్టర్ నాగమణి**

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :*



యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వై. నాగమణి అన్నారు. ఖమ్మం నగరంలోని సిరి చైతన్య జూనియర్ కళాశాలలో గురువారం యూత్ వెల్నెస్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తరగతి గది నుంచి విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చే దిశగా పయనించాలని, తల్లిదండ్రుల ఆశయాలను వారి ఆకాంక్షను నిలబెట్టే విధంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చెడు భావాలకు గురికాకుండా సన్ మార్గంలో వెళ్లాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సోమయ్య, అధ్యాపకులు శ్రీలత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు

*రఘునాథపాలెం ప్రభాతవార్త*

భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఘునాథపాలెం సి ఐ మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్ గారు సంయుక్తంగా పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ (వి.శీదీ) సౌజన్యంతో నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ (విలీతీతి) కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి నెహ్రు యువ కేంద్ర జిల్లా ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ ఉస్మాన్ షరీఫ్ గారు మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్ దుర్వినియోగం ఒక పెరుగుతున్న సమస్యగా మారిందనీ, ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందనీ, యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ, మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా, నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు. వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ విజయ రామ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఎలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1908 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు6 తీసుకుంటామని కఠినంగా హెచ్చరించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి కార్యక్రమం లో పాల్గొన్న యువతతో అధికారులు మత్తు పదార్థాలు వాడమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెంకటేశ్వర రావు గారికి మరియు కళాశాల యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర కృతజ్ఞతలు తెలిపింది.

